సూర్య
దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శనివారం | 15 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 16



## సమస్య ఉంటే మీ శ్రేయోభిలాషులకు తెలియజేయండి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

2 లో






### మేడారంలో కొనసాగుతున్న

# భక్తుల మొక్కులు

ఐలాపూర్ లో మొక్కులు చెల్లించుకున్న మంత్రి సీతక్క





4 లో

# డిజిటల్ మయం



మీట నొక్కితే...

అన్‌లైన్ లోనే ఏ టు జెడ్ సర్వీసులు

అందరి చేతిలో స్మార్ట్ ఫోన్

సులువుగా, వేగంగా అందుతున్న సేవలు

విస్తృతంగా వినియోగిస్తున్న

ఉమ్మడి జిల్లా ప్రజలు



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ సూర్య, అంతా డిజిటల్ మయం చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు మీట నొక్కితే అన్ లైన్ లో ఏ టూ జెడ్ సర్వసులు అందుతుండడంతో ఉమ్మడి జిల్లా ప్రజలు విస్తృతంగా వినియోగిస్తున్నారు. ఇప్పుడు జేబు లో డబ్బులు ఉండక్కర్లేదు. ఫుడ్ కావా లంటే హోటల్ వరకూ వెళ్లాల్సి పని లేదు... రైలు ఎక్కాలంటే టికెట్ కొనేందుకు క్యూలో నిల వాల్సిన పని లేదు. స్మార్ట్ ఫోన్ మిగతా 2లో..

## ఇసుక డంపుల తనిఖీ

'సూర్య' కథనానికి స్పందించిన అధికారులు

2 లో




## 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి దిశగా

# ప్రతి ఒక్కరూ జకృషి

రక్షణతో కూడిన ఉత్పత్తిపై దృష్టి సారించాలి

మహిళా ఉద్యోగులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి

సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్

5 లో



## డిసిసిబి, పాక్స్ పదవీకాలం పొడిగింపు

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం



6 లో

## మేడారం జాతర అన్ని ఏర్పాట్లతో సందడిగా జరుగుతుంది

జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్



5లో..

## వివాదంలో మానుకోట సేవాలాల్ ఆలయం..

ఇరు పార్టీల మధ్య ఘర్షణ

గేటుకు తాళం వేసిన పోలీసులు

మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ దంపతులను లోపలికి వెళ్ళనీయకుండా అడ్డుకున్న పోలీసులు

7 లో



# డిజిటల్ మయం

మొదటి పేజీ తరువాయి..

చేతిలో ఉంటే చాలు కావాల్సినవన్నీ ఇంటి తలుపు తడుతున్నాయి. ఫలితంగా చదువు రాని వారు కూడా అన్ లైన్ సర్వీసులను మొబైల్ ద్వారా వినియోగిస్తున్నారు. ఇన్నాళ్లు ప్రధాన నగరాలకే పరిమితమైన సర్వీసులు సైతం పల్లెలకు వ్యాపించాయి. ఫలితంగా ప్రతి ఒక్కరూ డిజిటల్ విధానా న్నే ఇష్టపడుతున్నారు. పండుగల సమయాల్లో షాపింగ్ లు కూడా అన్ లైన్ లోనే జరిగిపోతున్నా.

### మీట నొక్కితే చాలు...

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగామారుమూల పల్లె నుంచి పట్టణాల వరకు డిజిటల్ వాడకం పెరిగిపోయింది. అఖిరికి టీ తాగినా ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించే స్థాయికి చేరింది.. చిల్లర సమస్య తలెత్తకపోవడంతో ఆటో డ్రైవర్లు , టీ స్టాల్ నిర్వహకులు, తోపుడు బండ్లలోనూ అన్ లైన్ పేమెంట్ లకే జై కొడుతున్నారు.డిజిటల్ లావాదేవీలు అన్ లైన్ సర్వీసుల ద్వారా సమయం ఆదా అవుతోందని ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. 90 శాతం మంది అన్ లైన్ లావాదేవిలకే మొగ్గు చూపుతున్నారు. సామాన్యులు కూడా ఇంటి వద్ద నుంచి సేవలు పొందడంతో పాటు బస్సులు, రైళ్లలో ప్రయాణించే సమయం లో పాటు అన్ లైన్ ద్వారానే నగదు లావాదేవీలు చేసేందుకు ఇష్ట పడుతున్నారు కాలంతో పాటు రవాణా వ్యయం కూడా ఆదా అవుతోందని వారు పేర్కొంటున్నారు.



### అన్ లైన్ లో ఏ టు జెడ్ సర్వీసులు...

ఫోన్ పే, గూగుల్ ప్లే, ఆమెజాన్ పే, పేటీఎం, ఫ్యామ్ పే, ఐఆర్సిటీసీ, ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్ స్టాగ్రామ్, బ్యాంకు లావాదేవీల యాప్ ల, యూ ట్యూబ్ తదితర యాప్ లు, బ్రౌజింగ్ ద్వారా డిజిటల్ సేవలను ప్రజలు పొందుతున్నారు. అవసరాలకు అనుగుణంగా ఫోన్ లో మొబైల్ నంబరు ఆధారంగా లాగిన్ రిజిస్ట్రేషన్ చేసుకొని , నిమిషాల వ్య వధిలో సేవలు పొందుతున్నారు.



## ఇసుక డంపుల తనిఖీ

### 'సూర్య' కథనానికి స్పందించిన అధికారులు



సూర్య

13 Feb 2025 - Page 15

పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఇసుక సప్లయర్స్

ఇష్టారాజ్యంగా ఇసుక డంపుల ఏర్పాటు

జోరుగా సాగుతున్న ఇసుక రవాణా

కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 14(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో అక్రమంగా ఇసుక డంపులు ఏర్పాటుచేసి దందా నిర్వహిస్తున్న వ్యవహారంపై 'పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఇసుక సప్లయర్స్' శీర్షికతో గురువారం 'సూర్య' లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, రెవిన్యూ అధికారులతో సంయుక్తంగా శుక్రవారం ఇసుక డంపులను పరిశీలించి, తనిఖీ చేశారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేసిన, నిల్వ ఉంచిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుక డంపుల వద్ద ఏర్పాటుచేసిన బోర్డులను తొలగించారు. మూడు రోజుల్లో ఇసుక డంపులను ఖాళీ చేయాలని సూచించారు. తనిఖీల్లో రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, పోలీస్ కానిస్టేబుళ్లు నీరజ్, యాకూబ్ ఉన్నారు.




## జాతీయస్థాయి క్రీడలో గెలుపొందిన పర్వతగిరి గురుకుల విద్యార్థిని

పర్వతగిరి (ఫిబ్రవరి 15 )సూర్యా న్యూస్ : పర్వతగిరి మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలకు చెందిన రుచిత, ఫస్ట్ ఎంపీసీ జాతీయ స్థాయి ఫెన్సింగ్ గేమ్ లో గెలుపొంది రజత పతకం సాధించినట్లు ప్రిన్సిపల్ .అపర్ణ తెలిపారు. బీహార్ లోని పాట్నాలో పాటలీపుత్ర స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో 10, 11 ,12 ,13 తారీకులలో జరిగిన పోటి లో గెలిచిన రుచితను పాఠశాల ప్రిన్సపాల్ ,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# సమస్య ఉంటే మీ శ్రేయోభిలాషులకు తెలియజేయండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ సూర్య ప్రతినిధి ,ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ సూర్య: విధి నిర్వహణలో గాని లేదా ఏదైనా వ్యక్తిగత సమస్యలతో ఒత్తిళ్లకు గురి అవుతే నీ శ్రేయోభిలాషులకు లేదా నీ స్నేహితులకు తెలియజేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. విధినిర్వహణతో పాటు వ్యక్తిగతంగా ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లను నియంత్రించడం ఎలా అనే అంశంపై అవగాహన సదస్సు శుక్రవారం పోలీస్ కమిషనరేట్లోని రుద్రమదేవి ప్రాంగణంలో నిర్వహించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందితో పాటు పరిపాలన విభాగం అధికారులు సిబ్బంది పాల్గోన్న సదస్సుకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిధిగా పాల్గోన్నారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ ఉద్యోగులకు విధి నిర్వహణలో భాగంగా ఎన్నో పని ఒత్తిళ్లను ఎదుర్కోనాల్సి ఉంటుందని తెలిపారు. క్రమ శిక్షణ, ప్రణాళికబద్దంగా విధులు నిర్వహించడంతో ద్వారా ఈ ఒత్తిళ్లను అధిగమించ వచ్చని చెప్పారు. కాని వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్ల



చాలా ప్రమాదకరమని, కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు . కొన్ని సందర్బాల్లో ఒత్తిళ్ల తట్టుకోలేక క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబ రోడ్డున పడుతుందని తెలిపారు. ముఖ్యంగా క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని, ఒత్తిళ్ల అధిగమించేందుకు గాను రోజు కొద్ది సేవు వ్యాయామం లేదా యోగకు సమయాన్ని కేటాయించాలని తెలిపారు. మీ భావాలను ఇతరులతో పంచుకోండి, ఆరోగ్యకరమైన అహారపు అలవాట్లు చేసుకోవడంతో పాటు, ఆరోగ్యానికి హానీ కలిగించే అలవాట్లకు దూరంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీసులకు సూచించారు. అంతకు ముందుగా నగరానికి చెందిన మనస్తత్వవేత్తలు డా.జ్యోతి, స్వప్న బెన్నన్లు మానసిక ఒత్తిళ్లను ఏవిధంగా నియంత్రించుకోవాలని పోలీస్ సిబ్బంది, అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో డిసిపిలు షేక్ సలీమా, రవీందర్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, ఏసిపిలు జితేందర్,మధసూధన్,నాగయ్య,అనంతయ్య, ఏట రామకృష్ణతో పాటు ఆర్.ఐలు,ఇన్స్పెక్టర్లు, ఆర్.ఎస్.ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.







## రేషన్ షాప్ పై సివిల్ సప్లై అధికారుల దాడి

### రేషన్ డీలర్ అక్రమ బియ్యం దందా

### వేలిముద్ర పెట్టించుకుని వినియోగదారులకు

### బియ్యానికి బదులుగా నగదు

ఇనుగుర్తి, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి గ్రామంలో గల 24 నెంబర్ చౌక ధరల దుకాణంలో శుక్రవారం జిల్లా పౌర సరఫరాల అధికారులు ఆకస్మిక తనిఖీలను చేపట్టారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు కేసముద్రం మండల పరిధిలో గల మహమూద్ పట్నం శివారులో ఉన్న వీరాంజనేయ రైస్ మిల్ పై ఆకస్మిక తనిఖీలు చేపట్టి అక్రమంగా నిల్వ ఉంచిన15 క్వింటాలా పిడిఎస్ బియ్యాన్ని స్వాధీన పరుచుకొని సీజ్ చేసి రైస్ మిల్ యజమానిపై కేసు నమోదు చేశారు.ఇది ఇలా ఉండగా రైస్ మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచిన పీడియస్ బియ్యం పై అధికారులు కూపి లాగాగ కోమటిపల్లి గ్రామంలోని 24వ నెంబర్ రేషన్ షాప్ డీలర్ బానోత్ శాంతి వినియోగదారుల నుండి వేలిముద్రలు తీసుకొని వారికి బియ్యానికి బదులుగా నగదు ఇచ్చి అదే బియ్యాన్ని తిరిగి ఎక్కువ డబ్బులకు వీరాంజనేయ రైస్ మిల్లుకు అమ్ముతున్నారని సమాచారం లభించడంతో సదరు షాప్ పై సివిల్ సప్లై అధికారులు తనిఖీలు చేపట్టగా 7.5 క్వింటాల రేషన్ బియ్యం ఆన్లైన్ రికార్డు కంటే ఎక్కువగా ఉండడంతో అట్టి రేషన్ బియ్యాన్ని సీజ్ చేయడం జరిగింది.అదేవిధంగా డీలర్ బానోత్ శాంతి పై తెలంగాణ ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఆర్డర్ 2016 నిత్యవసర సరుకుల చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల అధికారి అందవరపు ప్రేమ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సివిల్ సప్లై ఆఫీసర్ రమేష్,టాస్క్ ఫోర్స్ అధికారి వసంత్ కుమార్,ఇనుగుర్తి రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహారావు పాల్గొన్నారు.

# శ్వేతార్క గణపతికి గజవాహన సేవ

వరంగల్ లీగల్ ఫిబ్రవరి 14 :మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ గణపతిగా భాసిల్లుతున్న కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో గజవాహన సేవలను నిర్వహించనున్నామని ఆలయ వ్యవ స్థాపక చైర్మన్ అయినవోలు వేంకటేశ్వర శర్మ శుక్రవారం తెలిపారు. ఆలయం లో స్వామివారి సేవల కొరకు ఆరడుగుల ఏనుగును తీసుకొచ్చామని, ఇకనుండి ఆలయంలో జరుపబడే ఆర్జిత సేవలలో ఈ ఏనుగుకు పూజలు నిర్వహించి స్వామివారి ఊరేగింపులలో ఏనుగు వినియోగించ బడుతుంద న్నారు. లోక కళ్యాణార్థమై ఎంతో వైవిద్యభరితమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న శ్వేతార్క గణపతి దేవాలయంలో వరంగల్ ,హన్మకొండ కాజీపేటలో మొట్టమొదటి సారిగా గజ వాహన సేవ (శ్వేతార్కగణపతికి ) స్వామివారికి గజమును తయారు చేయించి స్వామి వారి సేవలో వినియో గిస్తూ, భక్తులకు స్వయంగా





పూజ చేసుకునే అవకాశాన్ని కల్పించనున్నట్లు వారు తెలిపారు. ఆలయ వ్యవస్థాపకులు కీర్తిశేషులు అనంత మల్లయ్య సిద్ధాంతి ఉన్నప్పుడే స్వయంగా కేరళకు వెళ్లి దగ్గరుండి ఏనుగును తయారు చేయించారని, ఈ క్రమంలో పూర్తిగా తయారైన ఏనుగును కేరళ నుంచి శుక్రవారం తీసుకువచ్చినట్లు తెలిపారు. తొలిసారిగా ఆలయానికి వచ్చిన ఏను గుకు గుమ్మడికాయ తో దిష్టి తీసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గజారోహన పూజల వివరాలు త్వరలో తెలియచేయడం జరుగుతుందని ఆలయ మేనేజర్ లక్క రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ లక్క రవి, అసిస్టెంట్ మేనేజర్ సుధీర్,తుమ్మ శ్రీనివాస్,దేవులపల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో అభివృద్ధి పనులు చేసి ఆత్మహత్యలు చేసుకోవాలా...!

### చేసిన పనుల బిల్లులు చెల్లించని అసమర్థత ప్రభుత్వం

### చేసిన బిల్లులు చెల్లించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### పంచాయతీ భవనానికి పాఠశాల భవనానికి తాళాలు వేసిన మాజీ సర్పంచ్

### వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన వ్యక్తం చేసిన మాజీ సర్పంచ్ మరియు మాజీ పాలకవర్గం



నడి కూడ ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్. సూర్య: ప్రథమ పౌరులుగా 2018లో గెలిచి 2024 వరకు ప్రభుత్వ అధికారులు గ్రామ ప్రథమ పౌరులపై ఒత్తిడి తీసుకువచ్చి మెడపై కత్తి పెట్టినట్లుగా పలు అభివృద్ధి పనులు చేయాలని ఒత్తిడి చేస్తూ తీవ్ర ఇబ్బందులు పెడితే అప్పో సప్పో తెచ్చి అభివృద్ధి పనులు చేస్తే ఐదేళ్లు పూర్తి అయ్యి గ్రామ ప్రథమ పౌరుల పదవి కాలం ముగిసి 14 నెలలు గడిచిన ఇప్పటివరకు చేసిన అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించని రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత అని నడికుడ గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ రావు ఆవేదన వ్యక్తం చేశాడు. శుక్రవారం నడికుడ మండల కేంద్రంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి మరియు పాఠశాల భవనానికి తాళం వేసి వాటర్ ట్యాంక్ ఎక్కి బిల్లులు చెల్లించకపోతే ఆత్మహత్యలు తప్ప చేసేది ఏమీ లేదంటూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. మాజీ సర్పంచ్ మరియు మాజీ





పాలకవర్గం గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ ముందు బటాయించి ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తూ తక్షణమే చేసిన పనుల బిల్లులు చెల్లించాలని నినాదాలు చేశారు. మీడియా ముందు మాజీ సర్పంచ్ రవీందర్ రావు మాట్లాడుతూ నడి కూడ అభివృద్ధి కోసం 51,50,000 అప్పు చేసి అభివృద్ధి పనులు చేయడం జరిగిందని వాటి మిత్తి 15 లక్షల దాకా ఇప్పటివరకు కట్టడం జరిగిందని రెండు ఎకరాల భూమి అమ్ముకొని మిత్తి కట్టుకుంటున్నానని ఇప్పటివరకు చేసిన అభివృద్ధి పనుల బిల్లులు ప్రభుత్వం చెల్లించలేకపోతుందని మా కుటుంబం అందరం ఆత్మహత్య చేసుకోవడం తప్ప మాకు వేరే దారి లేదు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బిల్లులు చెల్లించకుంటే కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుంటామని మా ఆత్మహత్యతోనైనా పెండింగ్ బిల్లులు రిలీజ్ కావాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో చేసిన అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం పోవాలని బిల్లులు చెల్లించని యెడల ఎన్నికలు నిర్వహించరాదని అన్నారు. నిరసన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గ్రామ మాజీ పాలకవర్గం మరియు గ్రామస్తులంతా పాల్గొని బిల్లులు చెల్లించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ అభివృద్ధి చేసిన మాజీ ప్రథమ పౌరులపై కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కక్ష పెట్టుకుని నిధులు మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురి చేయడం ప్రభుత్వంది సిగ్గుచేటు అని తక్షణమే అభివృద్ధి చేసిన మాజీ ప్రథమ పౌరుల బిల్లులు తక్షణమే చెల్లించాలని గ్రామ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో ప్రథమ పౌరులు లేక పనులన్నీ కుంటుపడ్డాయని గ్రామాలలో ఏ పనులు సక్రమంగా నడవడం లేదు అధ్వానంగా గ్రామాలు కంపు కొడుతూ ఉన్నాయని తక్షణమే మాజీ ప్రథమ పౌరుల బిల్లులు చెల్లించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని నడికుడ గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మహా శివరాత్రికి ఆలయాల్లో

# పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి



**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**ఏర్పాట్లపై సంబంధిత శాఖల ఆధికారులతో సమీక్షించిన కలెక్టర్**

వరంగల్ , ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ సూర్య: మహా శివరాత్రి పండగ పర్వ దినం నేపథ్యంలో ఆలయాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఈనెల 26 వ తేది మహాశి వరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చేయాల్సిన ఏర్పాట్ల పై శుక్రవారం కలెక్టరేట్ లో సంబంధిత శాఖల ఉన్నతాధికారుల తో జరిగిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా విస్తృత చర్యలు చేపట్టాలని అన్నారు. వరంగల్ లోని ఆలయాల్లో దేవాదాయ శాఖ ద్వారా కాశీ విశ్వేశ్వరస్వామి, స్వయంభూ దేవాలయం, ఆకారపు బొమ్మలగుడి, దుర్గేశ్వరాలయం, భోగేశ్వసరాలయం తదితర ఆలయాల్లో ఆలయ సాంప్రదాయాల ప్రకారం రుద్రాభిషేకం, సామూహిక బిల్వార్చన, రుద్ర హోమం, ప్రవచనాలతో పాటు క్యూలైన్ మేనేజ్మెంట్, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. తాగునీరు వసతి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, విద్యుత్ వసతి, వాహనాల పార్కింగ్, ఆరుబయట ప్రదేశాల్లో విద్యుద్దీపాల ఏర్పాటు, చలువ పందిళ్లు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆలయాల ప్రాంతం లో గల అప్రోచ్ రోడ్లు సరిగా ఉన్నాయో లేదో క్షేత్ర స్థాయి లో పరిశీలించి మరమత్తులు చేపట్టాలని జిడబ్ల్యూ ఎంసీ అధికారులను ఆదేశించారు. నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా, ఆలయాల వద్ద వైద్య శిబిరాలు , అగ్నిమాపక నిరోధకాలు, తగినంత బందోబస్తు




చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. సమావేశం లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ సునీత, ఈఓ రత్నాకర్ రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, బల్దియా ఉప కమిషనర్ ప్రసన్నరాణి, ఈఈలు మహేందర్,శ్రీనివాస్ ఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్రశర్మ, పోలీసు ఎస్ ఐ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## ఆహార భద్రతను పాటించకపోతే చర్యలు తీసుకుంటాం

**నిబంధనలు కనుగుణంగా నాణ్యత ప్రమాణాలు పాటించాలి.**

**ప్రజలకు సురక్షితమైన ఆహారాన్ని అందించాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**




జనగామ అర్బన్, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ సూర్య: ఆహార భద్రతను పాటించకపోతే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.శుక్రవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఆహార పరిరక్షణ, ప్రమాణాల శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, డిసిపి రాజమహేంద్ర నాయక్ లతో కలిసి కలెక్టర్ ఆహార భద్రతపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆహార భద్రతపై ఆహార తయారీ, విక్రయదారులకు ముందుగా అవగాహన కార్యక్రమం చేపట్టాలని ఆహార భద్రత అధికారులకు సూచించారు. ముందుగా యాక్షన్ ప్లాన్ రూపొందించు కోవాలని, షెడ్యూలు కూడా ఇవ్వాలని, సంబంధిత అధికారులకు సూచించారు.వినియోగదారులను ఆకర్షించేందుకు ఆహారంలో వినియోగిస్తున్న హానికర రంగులు, నిషేధిత మయనిస్ వినియోగిస్తే జరిగే పరిమాణాలపై విక్రయ దారులకు శిక్షణ కార్యక్రమం కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఆహార భద్రత కై సంబంధిత అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందం ఏర్పాటు కావాలని, విస్తృత తనిఖీలు చేపట్టాలన్నారు. జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం ఆకస్మికంగా పర్యవేక్షణలు చేయాలన్నారు. ఆహార భద్రతలో నియమ నిబంధనలు పాటించని వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటా మన్నారు. సమావేశంలో వైద్య శాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున రావు, మహిళా శిశు సంక్షేమ అధికారిని ఫ్లోరెన్స్ , వ్యవసాయ శాఖ అధికారి రామారావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆహార భద్రత శాఖ ఉమ్మడి జిల్లాల అధికారి కృష్ణమూర్తి, జిల్లా అధికారి వినీల్, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు సాధిక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో కొనసాగుతున్న భక్తుల మొక్కులు

మేడారం/ములుగు రూరల్, ఫిబ్రవరి 14 ( మేజర్ న్యూస్ సూర్య ) : ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం మినీ జాతరలో భక్తుల మొక్కులు కొనసాగుతున్నాయి. ఈనెల 12న ప్రారంభమైన మినీ జాతర శనివారంతో ముగియనుంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులు సమ్మక్క, సారలమ్మ గద్దెలపై అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటున్నారు.





పసుపు, కుంకుమ, చీరె సారె, బంగారం (బెల్లం) సమర్పిస్తున్నారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కలెక్టర్ దివాకర టీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయగా భక్తులకు భద్రతా ఏర్పాట్లను ఎస్పీ శబరీష్ ఆధ్వర్యంలో చేపట్టారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి కన్నాయిగూడెం మండలం ఐలాపూర్ జాతరలో



సమ్మక్క సారలమ్మలను దర్శించుకొని మొక్కులు చెల్లించారు. మేడారంలో వనదేవతలను కలెక్టర్, ఎస్పీ దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

# మేడారం జాతర అన్ని ఏర్పాట్లతో సందడిగా జరుగుతుంది

### జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్

మేడారం/ ములుగు రూరల్ , ఫిబ్రవరి 14 ( మేజర్ న్యూస్ సూర్య ) : జిల్లాలోని మేడారం, ఐలాపూర్, కొండాయి, మల్యాల గ్రామాల్లో జరుగుతున్న మినీ మేడారం జాతరను జిల్లా అధికారుల సమన్వయంతో విజయవంతం చేశామని, రానున్న మేడారం మహా జాతరకు ఇదే తరహాలో ఏర్పాట్లు చేసి భక్తులకు ఇబ్బందులు కలగ కుండా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం గ్రామంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. దర్శించుకోగా ఆలయ పూజార్లు గిరిజన సంప్రదాయ పద్ధతిలో కలెక్టర్ ఆహ్వానం పలికి గద్దెల ప్రాంతంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఐటిడిఏ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మినీ మేడారం జాతరను పురస్కరిం చుకొని ఇప్పటివరకు ఐదు లక్షల మందికి పైగా భక్తులు అమ్మ వాళ్ళని దర్శించుకున్నారని, మినీ మేడారం జరిగే ప్రదేశాలలో మూడు లక్షలకు పైగా మంది భక్తులు అమ్మ వాళ్ళని దర్శించుకున్నారని తెలిపారు. మినీ మేడారం జాతర సందర్భంగా వచ్చే భక్తులతో పాటు ప్రతి శనివారం,





ఆదివారం రోజులలో భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని, రానున్న ఆదివారాన్ని దృష్టిలో ఉంచుకొని అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలుగకుండా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయడంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి ఉదయం 9 గంటల వరకు, సాయంకాలం 6 నుండి రాత్రి 9వరకు అధిక సంఖ్యలో భక్తులు తల్లులను దర్శించుకుం టున్నారని వివరించారు. మినీ మేడారం జరిగే గ్రామాలలో సైతం భక్తులకు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో మేడారం ఈవో రాజేందర్, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎం.డి. రఫీక్, డిడబ్లూఓ శిరీష, ఐటి డి ఏ ఎస్ ఓ రాజ్ కుమార్, తహసీల్దార్లు జగదీశ్వర్, రవీందర్, సృజన్ కుమార్ లు పాల్గొన్నారు.



### 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి దిశగా

# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

గణపురం రూరల్ ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ సూర్య:70 మిలియన్ టన్నుల ఉత్పత్తి దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రక్షణతో కూడిన ఉత్పత్తిపై దృష్టి సారించాలనిమహిళ ఉద్యోగులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని యంత్రాల వినియోగాన్ని పెంచి నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ అన్నారు. గురువారం సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్.బలరామ్, డైరెక్టర్,ఈ అండ్ ఎంసత్యనారాయణడైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెకట్స్ కొప్పుల వెంకటేశ్వర్లు భూపాలపల్లి కేటీకే ఓసీ 3 గనిలో ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ తమకు కేటాయించిన విధులను తప్పనిసరిగా ఎనిమిది గంటల సమయంలో నిర్వర్తించాలని, భారీ యంత్రాల వినియోగ సమయాన్ని పెంచాలని సూచించారు.సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా హాజరవుతూ నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని, అలాగే గనుల్లో వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న ఉద్యోగులతో ఛైర్మన్ మాట్లాడి వారికి కావలసిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అందరూ పనిలో అలసత్వాన్ని వదిలి ఉత్సాహంగా పని చేయాలని, విధులకు గైర్హాజరు కావడం వల్ల సంస్థకు వారి కుటుంబాలకు నష్టం జరుగుతుందని తెలిపారు.



మీకు కావలసిన అన్ని వనరులు పరికరాలు యసి డి యల్ లు ఏర్పాటు చేస్తామన్నారు.ఆసుపత్రుల అడ్మినిస్ట్రేషన్ కు మిలిటరీ డాక్టర్ ను నియమిస్తామని సంస్థలో మహిళా ఉద్యోగులు పెరుగుతున్న సందర్భంగా వారికి కావలసిన అన్ని ఏర్పాట్లను సంస్థ చేస్తుందని,అలాగే మహిళా ఉద్యోగులు ఉత్పత్తి ఉత్పాదకతకు కృషి చేయాలని, వారు వివిధ కేటగిరీలో ఉద్యోగాలను చేస్తూ ఉండాలని, భూగర్భంలో కూడా దిగి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకు తోడ్పడాలని సూచించారు. సంస్థలో చేరిన మహిళలకు ఇ.పి ఆపరేటర్లుగా వెళ్లడానికి అవకాశం ఉందని దానిని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గనుల్లో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు భద్రతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదక సాధించే దిశగా పని చేయాలనిగనిలో పనిచేస్తున్న ఉద్యోగులతో మాట్లాడారు అలాగే అక్కడికి విచ్చిన ఓసీ3 పరిసర గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలను విన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, జిఎం మనోహర్ జిఎం సి పి పి ఎస్ ఓ టు జి ఎం.కవీంద్ర, సీఎంఓఏ ఐ అధ్యక్షులు వెంకట రామిరెడ్డి, ప్రాజెక్టు అధికారి బిక్షమయ్య మేనేజర్ లు శ్రీనివాస్, శ్రీనాథ్ , ఏఐటియుసి గుర్తింపు సంఘం జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్, ఐ ఎన్ టి యు సిప్రాతినిధ్య సంఘం జనరల్ సెక్రటరీ రాజేందర్ తో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు,



## చెత్తను వేరు గా అందించడం పై అవగాహన కల్పించండి

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### కంపోస్టు యూనిట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్



వరంగల్ టౌన్, ఫిబ్రవరి 14 , మేజర్ న్యూస్ సూర్య: చెత్తను వేరు గా అందించడం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. పోతన ట్రాన్స్ఫర్ స్టేషన్ లో నిర్వహిస్తున్న కంపోస్టు యూనిట్ ను కమిషనర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి కంపోస్టు కొనసాగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమర్ధ శానిటేషన్ నిర్వహణలో భాగంగా నగర వ్యాప్తంగా పలు డివిజన్ లను ప్రయోగాత్మకంగా ఎంపిక చేసి నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగం గా తడి పొడి చెత్తను వేరు గా అందించడం పై చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం, తడి చెత్తను కంపోస్టు యూనిట్ లకు, పొడి చెత్తను డి ఆర్ సి సి కేంద్రాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. మోడల్ డివిజన్ల నుండి సేకరించిన తడి చెత్తను ఎరువుగా మార్చే ప్రక్రియ కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ఇవి సఫలం ఐతే అన్ని డివిజన్ లలో ఇవే తరహా విధానాలు అవలంబిస్తూ యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. అనంతరం ట్రాన్స్ఫర్ స్టేషన్ లో నిర్వహించ బడుతున్న డ్రై రిసోర్స్ సెంటర్ ను సందర్శించి పొడి చెత్త సేకరణ కోసం నిర్వహిస్తున్న నమోదు రిజిస్టర్ ను కమిషనర్ పరిశీలించారు. కార్యక్రమంలో బల్దియా ముఖ్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజారెడ్డి , ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజేష్, సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్, శానిటరీ ఇన్స్పెక్టర్ లు శ్యామ్, రాజ్ ,వెంకన్న ఐ టి సి వావ్ ప్రతినిధి పవన్, ఏం ఐ ఎస్ గౌతమి తదితరులు పాల్గొన్నారు.





## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఐలాపూర్ జాతరకు వెళ్తున్న పసిపిల్లలకు బాలామృతం బాదంపాలు

### ఆర్టీసీ బస్టాండ్ లో పంపిణీ

ఏటూరునాగారం.ఫిబ్రవరి 14మేజర్ న్యూస్ సూర్య: కన్నాయిగూడెం మండలం లోని ఐలాపూర్ సమ్మక్క సారలమ్మ జాతర పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఎటునగరం ఐసిడిఎస్ సిడిపిఓ ప్రేమలత ఆధ్వర్యంలో ఏటూరునాగారం బస్టాండ్ కేంద్రంలో జాతరకు నలుదిక్కుల నుండి వస్తున్న భక్తుల సౌకర్యార్థం మహిళా అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ నుండి శుక్రవారం రోజున బాలింతలకు, ఆరు సంవత్సరాల లోపున పిల్లలందరికీ బాలామృతం, కురుకురే, బాదంపాలు పిల్లలందరికీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ ప్రేమలత,సాయిబాబా దేవాలయం కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, ఐసిడిఎస్ ఉపాధ్యాయురాలు ఎం లలిత కుమారి, ఎం భవాని, హెల్పర్స్ రోజా, నాగమణి, వెంకటరమణ, జ్యోతి, సరోజన,శకుంతల తదితరులు పాల్గొన్నారు



# డిసిసిబి, పాక్స్ పదవీకాలం పొడిగింపు

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ సూర్య: తెలం గాణ రాష్ట్రంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) పాలక వర్గం మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పాక్స్) పాలక వర్గాల పదవీకాలన్ని 6 నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు డిసిసిబి చైర్మన్లు సత్తయ్య,రమేష్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,బోజా రెడ్డి,వేంకటేశ్వర రావు మరియు టీజీ క్యాబ్ ఎండీ గోపి తో కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఉత్తర్వులు అందుకున్నారు.ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూసహకార సంఘాల పదవి కాలం పొడగించినందుకు ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి,జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,సీతక్క మరియు కొండా సురేఖ,జిల్లా ఎమ్మెల్యేలు,ఎంపీలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు,అందరికీ పేరుపేరునా



కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో సహకార సంఘాలకు అందిస్తున్న సహాయ సహకారాలకు ధన్యవాదాలు తెలిపారు. రైతుల సంక్షేమం కొరకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ సంఘాల బలోపేతానికి రాబోయే రోజుల్లో మరింత కృషి చేస్తామని తెలిపారు.

# కోడిగుడ్లు, రాగి జావ అందించడం సాధ్యం కాదు

### మండల సిఐటియుసి

వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 14 సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ వెంకటాపురం మండల కమిటీ సమావేశం కుడుముల సమ్మక్క అధ్యక్షతన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణం లో జరిగినది ఈ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ పాఠశాలలో వంటలు చేస్తున్న వంట కార్మికుల బతుకులు దుర్భరంగా ఉన్నాయి అన్నారు, మార్కెట్ ధరలకు, ప్రభుత్వం ఇస్తున్న మెనూ చార్జీలకు ఏమాత్రం పొంతన లేకపోవడం తో వంట కార్మికులు అప్పుల పాలు అవుచున్నారు అన్నారు అందుకే మెనూ చార్జీలు తరగతి తో సంబంధం లేకుండా ప్రతీ విద్యార్థికి రూ 25 చెల్లించాలని కోడిగుడ్లు గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని అప్పటి వరకు కోడిగుడ్లు విద్యార్థులకు అందించడం సాధ్యం కాదు అన్నారు, అలాగే 24, సంవత్సరాల సర్వీసు దృష్ట్యా చిన్నా చితకా కారణాలతో వంట కార్మికులను తొలగించకుండా జిఓ విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఇంకా అల్పాహారం, బిల్లులు ఇప్పటి వరకూ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు అన్నారు అలాగే ఎలాంటి పారితోషికం లేకుండా రాగి జావ అందించడం సాధ్యం కాదు అన్నారు అలాగే నెలల తరబడి వంట బిల్లులు, వేతనాలు రావడం లేదు అన్నారు కనుక పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని




డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు,శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర నాయకురాలు సీతామహలక్ష్మి , ఏఐటియుసి రాష్ట్ర నాయకులు సింగు నర్సింగరావు, రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కుడుముల సమ్మక్క, నాయకులు పోదెం సమ్మక్క,వట్టం పార్వతి, చాగంటి నాగమణి,గొడాషాల నాగేశ్వరి, అన్నవేణ జ్యోతి,చిట్టెం మల్లమ్మ,భద్ధి రామలక్ష్మి,వాడం మధురవేణి, వేల్పుల తిరుపతమ్మ,పూసూరు రాధమ్మ ఏఐటియుసి నాయకులు పోడెం కొండయ్య, వేల్పుల మల్లఖార్జున్ తదితరులు పాల్గొన్నారు

# మినీ మేడారంలో భక్తులకు మెరుగైన వైద్యసేవలు

### డీఎంహెచ్వో డాక్టర్ గోపాల్ రావు

మేడారం/ములుగు రూరల్, ఫిబ్రవరి 14 ( మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో జరుగుతున్న మినీ జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎన్.గోపాల్ రావు అన్నారు. మేడారంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి రోగులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్వో మాట్లాడుతూ.. జాతరకు వచ్చి బీపీ, వాంతులు, విరేచనాలు, తేనెటీగల దాడి తదితర కారణాలతో బాధపడుతూ వైద్య శిబిరం వద్దకు వచ్చిన 110మంది






రోగులకు శుక్రవారం చికిత్స అందించినట్లు తెలిపారు. మేడారంలో ఈగలు ప్రబలకుండా మాంసం షాపుల వద్ద శానిటేషన్ పనులు చేపడుతున్నారని, షాపుల నిర్వాహకులకు అవగాహన కల్పించామన్నారు. నిలువ ఉన్న మందుల వివరాలను తెలుసుకున్న డీఎంహెచ్వో ఎమర్జెన్సీ మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. భక్తులకు వైద్యసేవలు సకాలంలో అందించాలని ఆదేశించారు. ఆర్టీసీ బస్టాండ్, జంపన్నవాగు వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ యమున, డీపీఎంవో సంజీవరావు, దుర్గారావు, వైద్యాధికారులు, పర్యవేక్షకులు, ఫార్మాసిస్ట్ కిరణ్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాదంలో మానుకోట సేవాలాల్ ఆలయం



### ఇరు పార్టీల మధ్య ఘర్షణ

### గేటుకు తాళం వేసిన పోలీసులు

### మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ దంపతులను

### లోపలికి వెళ్ళనీయకుండా అడ్డుకున్న పోలీసులు

మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్(సూర్య): గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అనంతరం ప్రాంతానికి రైతు వద్ద నుంచి ప్రభుత్వ భూమిని తీసుకొని ఈ ప్రాంత గిరిజనుల ఆరాధ దైవం సేవలాల్ మహారాజ్ దేవాలయాన్ని అనంతద్రి వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపాన నిర్మించారు అయితే సుమారు 8 సంవత్సరాల నుంచి గత ప్రభుత్వం కూడా సేవలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించగా అధికారులు. అప్పటి ప్రజాప్రతితులు లంబాడి గిరిజన. భక్తులు ఈ వేడుకలకు హాజరై జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు సంవత్సరం అయినప్పటికీ. సేవలాల్ జయంతి వేడుకలను ప్రభుత్వమే నిర్వహిస్తుంది ఈ క్రమంలోని మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి సీతామాలక్ష్మి తో కలిసి బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున దేవాలయం వద్దకు చేరుకొని. పండుగకు సంబంధించిన ప్రత్యేక నైవేద్యం తయారు చేయించే క్రమంలో. దేవాలయం ప్రహరీ గోడకు గేటుకు వేసిన తాళం పగలగొట్టి సమయంలో రెవిన్యూ. పోలీసులు అధికారులు అక్కడికి చేరుకొని. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తో పాటు కార్యకర్తలను అడ్డుకున్నారు. ఇంతలోనే కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కార్యకర్తలు భారీగా చేరుకోవడంతో ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని భక్తులు. ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు తో పాటు రూరల్ సీఐ సర్వయ్య. పట్టణ సీఐ దేవేందర్. ఇతర ప్రాంతాలు చెందిన పోలీస్ అధికారులు అక్కడ చేరుకొని ఎలాంటి ఘర్షణ వాతావరణం తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు అలాగే మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయకతో డిఎస్పి మాట్లాడుతూ



నేడు సేవలాల్ మహారాజ్ జయంతి పండగ ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఎలాంటి ఘర్షణలకు తావు ఇవ్వకూడదు. ఇక్కడి నుంచి వెళ్లిపోవాలంటూ చెప్పినప్పటికీ. ఇది దేవాలయం కాదు మా ఇల్లు మేము మా ఇంట్లోకి వెళ్తామంటూ మాజీ ఎమ్మెల్యే సతీమణి సీతామాలక్ష్మి అధికారులతో వాగ్వాదం చేశారు. తర్వాత మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి పోలీస్ అధికారులు ఇరువురి కార్యకర్తలను, మాజీ ఎమ్మెల్యే దంపతులను అక్కడి నుంచి పంపించారు. దీంతో భక్తులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు... అది ప్రభుత్వ భూమి.. ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు రమేష్.. గత ప్రభుత్వ హాయంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ప్రభుత్వ భూమిలో సేవలాల్ మహారాజ్ దేవాలయం నిర్మించారు. ఇప్పుడు ఆ స్థలం నాదే అనడం సరికాదు. ఈ దేవాలయం స్థలం అందరిదీ. నేడు జరిగే జయంతి వేడుకలను ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలి.



## పాఠశాలల్లో మౌలిక వసతులు చేపట్టండి

### రాష్ట్ర విద్య శాఖ సెక్రటరీ యోగితా రాణా

### పిఎం-శ్రీ సర్వ శిక్ష అభియాన్

### పనుల పురోగతి పై జూమ్ ద్వారా సమీక్ష

### సమీక్ష సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా సత్య శారద

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి14 మేజర్ న్యూస్ (సూర్య): పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు కు వేగవంతంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర విద్య శాఖ సెక్రటరీ యోగితా రాణా అన్నారు.శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు,విద్యాశాఖ అధికారులతో జరిగిన జూమ్ సమావేశం లో వరంగల్ కలెక్టర్ డా.సత్య శారద పాల్గొన్నారు.ఈ సందర్భం గా రాష్ట్ర సెక్రటరీ మాట్లాడుతూ పీఎం శ్రీ (ప్రై మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) సర్వ శిక్ష అభియాన్ పథకం కింద ఎంపికైన పాఠశాలలకు మంజూరైన నిధులను వివిధ వసతుల కల్పనకు సత్వరమే వినియోగించాలన్నారు. పీఎం శ్రీ పాఠశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు వివిధ స్ఫూర్తిదాయకమైన,విజ్ఞాన, కథల పుస్తకాలను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాలన్నారు.పీఎం శ్రీ పథకం కింద ఎంపిక చేసిన ప్రతి పాఠశాలలో మ్యూజికల్ బ్యాండ్ ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలల్లో క్రీడోత్సవాలు, వార్షికోత్సవం తప్పనిసరిగా నిర్వహించాలన్నారు.విద్యార్థులను విజ్ఞాన యాత్రలో భాగంగా చారిత్రక ప్రదేశాలు, ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను దర్శించేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు.పాఠశాలల్లో గ్రీన్ ఫండ్ కింద కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సర్వ శిక్షణాభియాన్ పథకం క్రింద జిల్లాలకు కేటాయించిన నిధులను కూడా త్వరితగతిన వెచ్చించి జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమగు సదుపాయాలు కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూవరంగల్ జిల్లా పరిధి లో పీఎం శ్రీ పథకం కింద 16 పాఠశాలలను ఎంపిక చేసి ప్రభుత్వం కేటాయించిన నిధుల ద్వారా చేపట్టిన పనుల్లో కొన్ని పూర్తయినాయని,కొన్ని పనులు వివిధ దశల్లో పురోగతి లో ఉన్నాయని తెలిపారు.అదేంవిధంగా సర్వ శిక్ష అభియాన్ క్రింద మంజూరైన నిధులను కూడా ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఆయా పాఠశాలలకు అభివృద్ధి పనుల చెల్లింపు నిమిత్తం నిధులను కూడా కేటాయించినట్లు కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ విజయలక్ష్మి జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురవేల్లి మల్లన్న ఉత్సవాల

## పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి సీతక్క



ఏటూరు నాగారం ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో ఈనెల 26 మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కొమురవెల్లి మల్లన్న ఆలయ నిర్మాణ కమిటీ వ్యవస్థాపకులు గోగు మల్లయ్య జ్యోతి. లు కొమురవేల్లి మల్లన్న పట్నాలు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది ఉత్సవాల గోడ పత్రికలను శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అద్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న. జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి.జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్. మండల అధ్యక్షుడు చిటమట రఘు. మాజీ జెడ్పిటిసి నామకరం చందు గాంధీ. నాయకులు. జాడి రాంబాబు. ఖలీల్. వావిలాల నరసింహారావు. వావిలాల చిన్న ఎల్లయ్య. గద్దల నవీన్. ఎండి అప్సర్. సర్వా ఆక్షిత్. పోలబోయిన గోపాల్. సాయి. గంపల శివకుమార్. గద్దల నవీన్. రమేష్. ముతేష్. హనుమంతు. గౌస్. శ్రీను. పాల్గొన్నారు.

## బెస్ట్ లీడర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు అందుకున్న యాదగిరి,రాజ్ కుమార్

స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి14,మేజర్ న్యూస్(సూర్య):టిఎస్ఈఈ యునియన్- 327 ఐఎన్టియుసి,ఐసిఎఫ్టియు ఉపాధ్యక్షుడు అలాగే అఖిలభారత ఐఎన్టియుసి అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి 95వ జన్మదినం సందర్భంగా వారి స్వహస్థాలతో శుక్రవారం హైదారాబాద్ లోని ఆయనవాసంలో 2024సంవత్సరంలో ఉత్తమ నాయకులుగా ప్రతిభ కనబరిచిన ఉత్తమ నాయకులను గుర్తించి(బెస్ట్ లీడర్ ఆఫ్ ది ఇయర్) ప్రతిభా పురస్కార అవార్డులు అందించారు. అందులోజనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ విద్యుత్ కార్మిక యూనియన్ నాయకుడు ఐఎన్టియుసి 327-యూనియన్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఒడ్డేపల్లి యాదగిరి,బూసాని రాజ్ కుమార్ ఈ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ అహర్నిశలు కార్మికుల కష్ట సుఖాల్లో భాగంపంచుకుంటూ కార్మికులను కంటికి రెప్పల్లా కాపాడుకుంటూ వారికి ఏ ఆపద వచ్చినా క్షణాల్లో వాలిపోయి వారి సమస్యలను పరిష్కరించడానికి అధికారులతో వాదించి మరీ సనస్యలను తీర్చుతున్న జంట నాయకులకు ప్రతిభా పురస్కారాలు రావడం వారి కృషికి పట్టుదలకు నిదర్శనమన్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ ఐఎన్టియుసి 327-యునియన్ స్టేట్ సెక్రటరి జనరల్ ఇనుగాల శ్రీధర్ ను ఆదర్శంగా తీసుకుని పనిచేయడం వల్లనే ఈరోజు ఇంతటి గుర్తింపు వచ్చిందన్నారు. ఈపురస్కారంతో ఇంకా రెట్టింపు ఉత్సాహంతో ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సీనియర్ వర్కింగ్ ప్రసిడెంట్ నీలం ఐలేశ్,స్టేట్ వైస్ ప్రసిడెంట్ చెట్టిపల్లి నరేందర్ రెడ్డి జనగాం జిల్లా సీనియర్ వర్కింగ్ ప్రసిడెంట్ బాతోజు వీరాంజనేయులు,చంద్రశేఖర్,వాసం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలల్లో అభివృద్ధి పనులను పూర్తిచేస్తాం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ అర్బన్, ఫిబ్రవరి 14 ,మేజర్ న్యూస్ సూర్య: పాఠశాలలో అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పి.ఎం.శ్రీ , సమగ్ర శిక్ష పథకాల అమలు తీరుపై హైదరాబాద్ నుండి పాఠశాల విద్య డైరెక్టర్ నర్సింహారెడ్డి తో కలిసి రాష్ట్ర విద్యా శాఖ సెక్రెటరీ యోగిత రాణా జిల్లా కలెక్టర్ లతో సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సంబంధిత పాఠశాలల విద్యాశాఖ అధికారులు తో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పి.ఎం.శ్రీ క్రింద ఎంపిక చేయబడిన 15 పాఠశాలల్లో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం విడుదల చేయబడిన నిధులు, అలాగే జిల్లాలోని అన్ని పాఠశాలల్లో అభివృద్ధి పనులు సమగ్రంగా నిర్వహించడానికి సమగ్ర శిక్ష క్రింద కేటాయించిన నిధులు, వాటి వినియోగం పై పలు సూచనలు చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు ఈ ఆర్థిక సంవత్సరంలోనే పూర్తి చేయాలని రాష్ట్ర విద్యా శాఖ సెక్రెటరీ యోగిత రాణా అధికారులను ఆదేశించగా పనులు వేగవంతం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. వివిధ పనులను మంజూరు చేయడం జరిగిందని, నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షిస్తున్నామన్నారు. ప నులను నిర్ణీత సమయంలో పూర్తి చేసి నివేదికఅందజేస్తామన్నారు.వీడియో కాన్ఫ రెన్స్ అనంతరం ప్రధానోపాధ్యాయు లతో కలెక్టర్ సమీక్షించారు.పాఠశాలల్లో చేపడుతు న్న అభివృద్ధి పనుల ప్రగతి వేగవంతం గా ఉండాలని, సోలార్ ఫెన్సింగ్ చేపట్టాలని ఆదేశించారు. సి.సి.కెమెరా లు ఏర్పాటు చేయాలన్నారు. గ్రీనరి కొరకు మొక్కలు నాటించాలని, ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేసి కూరగాయల పెం పకం చేపట్టాలని సూచించారు.పాఠశాల తలుపులు, కిటికీ తలుపులు మరమ్మత్తు చేయించాలన్నారు. హైమాస్ లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు. విజ్ఞానాన్ని అందించేందుకు విద్యార్థులతో చరిత్రా త్మక ప్రదేశాలు , ప్రాజెక్టు లు, ఉన్నత విద్యాలయాలను సందర్శించేలా ఏర్పా ట్లు చేయాలని తెలిపారు. వీడియో కా న్ఫరెన్స్లో జిల్లా విద్యాశాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## ఈ నెల 16 నుంచి 28 వరకు

# మరోసారి కులగణన సర్వే

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, ఫిబ్రవరి 14 ,మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణలో తొలిసారి చేపట్టిన కులగణన సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) లో ఎవరైతే వివిధ కారణాలచే పాల్గొనలేదో అటువంటి వారి కోసం మరోసారి సర్వే నిర్వహణ ఉంటుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఈ నెల 16 నుంచి 28 వరకు సర్వేను నిర్వహిస్తామని, టోల్ ఫ్రీ నెంబర్ 9052308621 కి ఫోన్ చేయవచ్చని తెలిపారు. ప్రజాపాలన సేవా కేంద్రాలలో , అలాగే ఆన్లైన్ లో ఫారం ని డౌన్లోడ్ చేసుకొని దానిని సంబంధిత ప్రజాపాలన కేంద్రాలలో ఇచ్చి ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సర్వేకు సహకరించాలని, పూర్తివివరాలను ఇవ్వాలని కోరారు.

# పీఎం శ్రీ పాఠశాలల్లో వసతుల కల్పనకు నిధులను వినియోగించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య




హనుమకొండ, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ సూర్య: పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలలకు మంజూరైన నిధులను పాఠశాలల్లో వివిధ వసతుల కల్పనకు సత్వరమే వినియోగించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఎంపిక చేసిన పాఠశాలల్లో పీఎం శ్రీ పథకం నిధుల వినియోగం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు ఎంపీడీవోలు, ఎంఈఓ లు, ఏ ఈ లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని ఎంపీడీవోలు, ఎంఈఓ, ఏఈలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా ఒక గంటపాటు నిర్వహించాలన్నారు. ప్రతి విద్యార్థికి అల్పాహారాన్ని ( స్నాక్స్ ) అందించాలని, విద్యాశాఖ రూపొందించిన అభ్యాస దీపికలను తప్పనిసరిగా వినియోగించాలన్నారు. ప్రతి పాఠశాల కూడా వంద శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. విద్యార్థుల జిపిఏ పెరుగుదలకు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 19 ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా (పీఎంశ్రీ )పాఠశాలల్లో వాటికి కేటాయించిన నిధులను సకాలంలో వినియోగించాలన్నారు. పీఎం శ్రీ పాఠశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటుచేసి విద్యార్థులకు వివిధ స్ఫూర్తిదాయకమైన, విజ్ఞాన, కథల పుస్తకాలను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాలని తెలిపారు. పీఎం శ్రీ పథకం కింద ఎంపిక చేసిన ప్రతి పాఠశాలలో మ్యూజికల్ బ్యాండ్ ఏర్పాటు చేయాలన్నారు. వివిధ రంగులతో కూడిన డస్ట్ బిన్లను ఏర్పాటు చేయాల న్నారు. పాఠశాలల్లో క్రీడోత్సవం, వార్షికోత్సవం తప్పనిసరిగా నిర్వహించా లని తెలిపారు. పాఠశాలల్లోని విద్యార్థులను విజ్ఞాన యాత్రలో భాగంగా చారిత్రక ప్రదేశాలు, ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు దర్శించేలా కార్యక్రమం చేపట్టాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో స్కూల్ లీడర్, క్లాస్ లీడర్, తరగతిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు బ్యాడ్జులను అందించాలన్నారు. జిల్లాలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థులను తెలంగాణ దర్శిని లో భాగంగా చారిత్రక ప్రదేశాలను దర్శించేలా చేయాలన్నారు. విద్యార్థులు తయారుచేసిన సృజనాత్మక కృత్యాలను పాఠశాలలో ప్రదర్శించే విధంగా డిస్ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలల్లో గ్రీన్ ఫండ్ కింద కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులలో మిగిలిన వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, సమగ్ర శిక్ష గుణాత్మక విద్య సమన్వయ అధికారి ఎ.శ్రీనివాస్ రెడ్డి, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ బద్దం సుదర్శన్ రెడ్డి, జిసిడిఓ సునీత, ప్రణాళిక అధికారి బోయినపల్లి మహేష్, సహాయ గణాంక సమన్వయకులు రఘు చందర్ రావు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.





# ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం

## నియంత్రణకు పకడ్బందీ చర్యలు
## ఇసుక అక్రమ రవాణా పై నిరంతర పర్యవేక్షణ
## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
## ఎస్ఐ తాజుద్దీన్

ఏటూరునాగారం. ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ సూర్య : ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతూ నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటామని ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు.ములుగు ఎస్పి డా. శబరీష్. పి ఐపీఎస్ ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు ఎస్ఐ తాజుద్దీన్ గారూ శుక్ర వారం రాత్రి అటవీ శాఖ కార్యాలయం





చెక్ పోస్ట్ వద్ద పోలీసు సిబ్బంది తో నిఘా పటిష్టం చేసి ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతు. విస్తృతం గా తనిఖీ లు చేపట్టారు.ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాడం. జరుగుతుంది అన్నారు ములుగు జిల్లా పరిధిలో ఇసుక క్వారీల పై నిఘాఏర్పాటు చేయడం జరిగింది.నిభందనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.క్వారీలో పనిచేసే సిబ్బంది ఎవరైనా ఎటువంటి అక్రమాలకు పాల్పడిన, జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్దానం లాంటి ఉల్లంఘన లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్వారీలలో అలాగే ఇసుక తవ్వకం జరిపే అవకాశం ఉన్న నదులు, వాగుల వద్ద ఆకస్మిక తనిఖీలు, నిర్వహించడం జరుగుతుంది అన్నారు.ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతంలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలిని తెలిపారు.అక్రమ రవాణా పూర్తి స్థాయి లో నిర్మూలించడం లక్ష్యంగా చేసుకుని ముందుకు పోవడం జరుగుతుందని అన్నారు. అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తాండ్ర కుమార్ వర్ధంతి



గీసుగొండ ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ (సూర్య) ఎంసిపీఐ యూ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర కుమార్ మూడవ వర్ధంతి సందర్భంగా గీసుగొండ మండలం కొమ్మాల గ్రామంలో వారికి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గీసుకొండ మండల సహాయ కార్యదర్శి గూడ సురేష్,డివిజన్ కమిటీ సభ్యులు బండి బుచ్చన్న, సోమిడీ రవన్న,మండల కమిటీ సభ్యులు జక్కుల రాజు,ఈర్ల బుచ్చయ్య,గాదం దూడయా,గాద మల్లయ్య,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల ఆందోళన విజయవంతం చేయండి



జఫర్ గడ్, ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ సూర్య: ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు తలపెట్టిన ఆందోళన, ఆటోల బంద్ కార్యక్రమాన్ని ఆటో డ్రైవర్ యూనియన్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆటో డ్రైవర్స్ యూనియన్ ఉప్పుగల్ అధ్యక్షులు పులి ధనుంజయ గౌడ్ అన్నారు. ఆటో డ్రైవర్స్ సమస్యలను పరిష్క రిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి నాలుగు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు సమస్యల పరిష్కరించలేని వెంటనే వారి సమస్యలను పరిష్కరి ంచాలని డిమాండ్ చేశారు. పదివేల కోట్ల రూపాయల నిధులను ఆటో డ్రైవర్స్ యూనియన్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. నేటి బందును ఆటో డ్రైవర్స్ అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి

రాయపర్తి, ఫిబ్రవరి 14(మేజర్ న్యూస్ సూర్య): దుర్గమ్మ తల్లి ఆశీస్సులు పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరికీపై ఉండాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని మైలారం గ్రామంలో నిర్వహిస్తున్న దుర్గమ్మ,మారమ్మ తల్లి ఉత్సవాలలో నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి,ఎమ్మెల్యే యశస్వినీ రాజా రామ్మోహన్ రెడ్డి దంపతులు పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ దైవ భక్తి నీ కలిగి ఉండాలని అన్నారు.గ్రామ దేవతలకు పూజించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు సమ్మయ్య,మండల నాయకులు పెండ్లి మహేందర్ రెడ్డి మాచర్ల ప్రభాకర్,రెంటాల గోవర్ధన్ రెడ్డి, చిర్ర మల్లయ్య, గబ్బెట బాబు, ఉలెంగుల యాదగిరి, ఉల్లెంగుల నర్సయ్య, లేతకుల యాదవ రెడ్డి, ఎసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చింతంను పరామర్శించిన గండ్ర



గీసుగొండ ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం మాతృమూర్తి కీ.శే.చింతం వెంకటలక్ష్మి ఇటీవల పరమవదించగా వారి స్వగ్రామం గీసుగొండ మండలం మొగిలిచర్ల గ్రామంలో జరిగిన దశ దిన కర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పాల్గొన్ని వారి చిత్రపట్టం వద్ద నివాళులార్పించి, సధానందంను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, చిట్యాల మండల మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, పాక్స్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి,యూత్ అధ్యక్షుడు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17న ఇసుక డంపుల వేలం

### తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి



గణపురం, ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ సూర్య: అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులకు ఈనెల 17 సోమవారం నా వేలంపాట నిర్వహించడం జరుగుతుందని గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి తెలిపారు.మండలంలోని మైలారం, చెల్పూర్ గ్రామాల్లో అక్రమంగా నిలువ చేసిన ఇసుక డంపులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని నిబంధనల మేరకుఈ రెండు గ్రామాల్లో సీజ్ చేసిన ఇసుకను 17 న మధ్యాహ్నం 2 గంటలకు వేలంపాట వేయడం జరుగుతుందని ఆసక్తిగల రైతులు రూ. 5 వేల డిపాజిట్ సొమ్ము చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని పూర్తి వివరాలకు గణపురం తాహ సిల్దార్ కార్యాలయం లో సంప్రదించాలని అన్నారు.

# పంటను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### నాకు సుమారు 2.60 లక్షల నష్టం వాటిల్లింది

### పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధిత రైతు యార రాజు

స్టేషన్ ఘనపూర్,ఫిబ్రవరి14 మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జి స్టేషన్ ఘనపూర్ మండలం అక్కపల్లి గూడెం గ్రామానికి చెందిన యార రాజు అనే రైతు చేనును అదే గ్రామానికి చెందిన పగిడిపల్లి ఎల్లయ్య అనే వ్యక్తి రాత్రి రాత్రే ధ్వంసం చేయడం జరిగిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. శుక్రవారం బాధితుడు రాజు అతని భార్య అక్షయ మాట్లాడుతూ తాము గత నాలుగు సంవత్సరాల క్రితం పగిడిపల్లి గోపయ్య వద్ద 15 లక్షలకు ఎకరం చొప్పున నాలుగు ఎకరాలు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అప్పుడు భూమి విషయంపై గోపయ్యకు ఆయన దాయాదు పగిడిపల్లి ఎల్లయ్యకు మధ్య గొడవ ఉండడంతో గొడవ సద్దుమణిగిన తరువాతనే తాము కొనుగోలు చేసి పూర్తి డబ్బులు చెల్లించడం జరిగిందని పేర్కొన్నారు. ఆతరువాత గోపయ్య బ్రతికి ఉన్నన్ని రోజులు ఎల్లయ్య భూమి విషయం లేవనెత్తలేదని అతను చనిపోయిన తరువాత తనకు 30 గుంటల భూమి రావాలని తమతో గొడవలు పడుతున్నాడని తెలిపారు.ఈ విషయంపై గతంలో పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేయగా అప్పటి సీఐ ఎల్లయ్యను మందలించాడని అన్నారు. పెద్ద మనుషులు ఎవరి హద్దులలో వారు ఉండాలని కాగితాలు రాసి ఇచ్చారన్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత మళ్లీ వచ్చి చేతికొచ్చిన పంట ధ్వంసం చేశాడనిఆవేదన వ్యక్తం చేశారు.ఎల్లయ్య చేసిన ఈ చర్య వల్ల తమ రెండు ఎకరాల మొక్కజొన్న, అర ఎకరం పొగాకు పూర్తిగా ధ్వంసం అయింది. పెట్టుబడి తో సహా సుమారు 2.60 లక్షల నష్టం వాటిల్లిందని రోధించారు.అతని వల్ల తమకు ప్రాణ భయం ఉందని తమ జీవనాధారాన్ని నష్టపరిచిన అతనిపై చట్ట పర చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది బాధితులు తెలిపారు.







### దుర్గమ్మ, మారెమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి, ఫిబ్రవరి 14(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని మైలారం గ్రామంలో దుర్గమ్మ తల్లి పండుగ సందర్భంగా ఉత్సవ కమిటీ, గ్రామ పెద్దలు ఆహ్వానం మేరకు శుక్రవారం దుర్గమ్మ తల్లి,మారెమ్మ తల్లి ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ గ్రామాలలో బడి గుడి ఉన్నట్లయితే ఆ గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటాయన్నారు గ్రామస్తులు తమ కుటుంబ సభ్యులు బంధువులతో దుర్గమ్మ మారెమ్మ పండుగను సుఖ సంతోషాలతో జరుపుకొని ఆ దేవతల యొక్క దీవెనలు పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, లేతకుల రంగారెడ్డి, లేతాకుల మధుకర్ రెడ్డి,లెతాకుల మహేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,అమ్మి రెడ్డి, తాళ్లపల్లి సంతోష్ గౌడ్, సంకినేని ఎల్ల స్వామి, ఎండి అష్రఫ్ పాషా, ముద్ర బోయిన సుధాకర్, చందు రాము తదితరులు పాల్గొన్నారు.

## బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్

### బంజారాల సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా వేడుకలు

### మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్,ఫిబ్రవరి14,మేజర్ న్యూస్(సూర్య):బంజారాల ఆ రాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను మన సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టేలా నిర్వహించు కుందామని మాజీ ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.శుక్రవారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై నియోజకవర్గప రిధిలోని 7మండలాల గిరిజన, బంజారా నాయకులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 15నుండి 21వరకు అధికారికంగా నిర్వహించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 19వ తేదీన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రం జఫర్ గడ్ రోడ్డులోని పద్మావతి ఫంక్షన్ హాల్లో ఉదయం 11గంటలకు సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో 2కోట్లతో బంజారా భవన్ నిర్మాణ పనులు కొనసాగితున్నాయని తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని చాలా తండాలు గ్రామ పంచాయతీలుగా మారాయని, నియోజకవర్గ పరిధిలోని అన్ని తండాలలో 50కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ఇంకా చేపట్టాల్సిన రోడ్ల ప్రతిపాధనలను ప్రభుత్వానికి పంపించినట్లు, తండాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తండాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గంలోని బంజారా, గిరిజన సోదరులు ఈ నెల 19న జరిగే సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను మన ఇంటి పండుగలా భావించి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు రాజేష్ నాయక్,మాజీ జడ్పిటిసి స్వామి నాయక్, మాజీ సర్పంచ్ భూక్య సుధాకర్ నాయక్,మాజీ మండకాధ్యక్షుడు భూక్య రమేష్ నాయక్,నియోజకవర్గ బంజారా ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్స్ క్యాలెండర్ ఆవిష్కరణ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి14, మేజర్ న్యూస్ (సూర్య ): స్థానిక జిల్లా కేంద్రంలోని తెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్స్ కార్యాలయంలోతెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్స్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్,రాష్ట్ర కార్యదర్శి రాయల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని రియల్ ఎస్టేట్ ఏజెంట్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కొరకు కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికైనా ఎల్ఆర్ఎస్ ఉచితంగా చెయ్యాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. త్వరలోనే జిల్లా కేంద్రంలో ఉన్న సంఘ సభ్యులందరికీ ఐడెంటి కార్డ్స్ ఇస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశ గాని కృష్ణ గౌడ్, పట్టణ అధ్యక్షులు తీగల దుర్గేష్, జిల్లా ఉపాధ్యక్షులు గంటి శ్రీనివాస్, పట్టణ కోశాధికారి దాచేపల్లి సుధాకర్, ఎండి నాజర్ మహిళా ప్రతినిధి ఉమాదేవి, కాలేరు మురళి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ, పీఎంపీల దాతృత్వం మృతుని కుటుంబానికి పరామర్శ రూ.36 వేల విలువైన ఫిక్స్ డ్ బాండ్ అందజేత



కేసముద్రం,ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మునిసిపాలిటీ పరిధిలోని దన్నసరి కి చెందిన ఆర్ఎంపి వైద్యుడు గోపాల వెంకట్ రెడ్డి ఇటీవల మృతిచెందగా కేసముద్ర మండల ఆర్ఎంపి,పిఎంపి వైద్యుల సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆర్ఎంపీ,పీఎంపీ వైద్యులు మృతుని కుటుంబానికి తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు.శుక్రవారం జిల్లా కమిటీ అధ్యక్షులు గౌరోజు రవీంద్ర చారి,జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు మహమ్మద్ నజీర్ అహ్మద్, మండల కమిటీ అధ్యక్షులు పిల్లి శ్రీనువాస్ మృతుడు వెంకటరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి,కుటుంబ సభ్యులను ఓదార్చి, అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మృతుడు వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అదేవిధంగా ఆర్.ఎం.పి పిఎంపీల సంఘం కేసముద్రం మండల అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలోని ఆర్ఎంపి, పి.ఎం.పి వైద్యుల నుండి సేకరించిన రూ.36 వేలను బ్యాంకులో ఫిక్స్ డ్ డిపాజిట్ చేసి,బాండును మృతుని సతీమణికి అందజేశారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామీణ వైద్యులకు ఎవరికైనా ఇలాంటి సంఘటనలు జరిగి నప్పుడు అందరం ఐక్యంగా ఉండి బాధితులకు అండగా ఉందామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏకాంతం, మండల కార్యదర్శి భాస్కర్,సీనియర్ వైద్యులు వెంకట్ రెడ్డి,నాగిరెడ్డి,వేణు,ధన్న సరి సింగిల్ విండో సీఈఓ గోపాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ ఉగ్రవాద దాడిలో , పుల్వామా అమర జవాన్ల త్యాగం మరువలేనిది



తొర్రూర్ ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ (సూర్య) దేశ రక్షణ కోసం వీర జవాన్లపుల్వామ లో అమరులైన వీర యోధుల ను స్మరిస్తూ శుక్రవారం తొర్రూరు పట్టణంలో బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం వద్ద వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు మాట్లాడుతూ 2019లో జమ్మూ నుంచి శ్రీనగర్ వెళుతున్న భారత సైనికులపై పుల్వామ వద్ద పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్ర మూకలు దొంగచాటుగా బాంబు దాడుల కు పాల్పడి 20మంది ని పొట్టన పెట్టుకున్నారని,పుల్వామ అమర జవాన్ల త్యాగం మరువలేనిది అని వారి ఆత్మ లకు శాంతి చేకూరేలా ప్రతీ భారతీయుడు ఈరోజు వారికి నివాళులు అర్పించాలని కోరారు.ప్రధాని నరేంద్ర మోడీ పుల్వామ దాడికి పాల్పడిన ఉగ్ర మూకలను సర్జికల్ స్ట్రైక్స్ చేసి అంతమొందించి ప్రతీకారం తీర్చుకున్నాడు అని, దాయాదులు మరోసారి భారత్ వైపు కన్నెత్తి చూడకుండా చావుదెబ్బ తీసశాడని,భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చి వారిపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేకుండా దేశ భద్రత కోసం రాజీ లేని నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.దేశం కోసం తమ ప్రాణాలను తృణ ప్రాయంగా బలిదానం చేసిన అమర జవాన్ల కుటుంబాలకు దేశం యావత్తూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్, తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షుడు గట్టు రాంబాబు, జిల్లా, మండల నాయకులుఎనగందుల శ్రవణ్, అలిసెరి రవిబాబు, మంగళపల్లి యాకయ్య,గడల శేఖర్, గట్ల భరత్, జలగం రవి, దేవరకొండ విష్ణు, నూకల నవీన్, శీలం శ్రీనాథ్,గంధం రాజు, కుమ్మరికుంట్ల శివ, తాటి జగదీష్, నడిగడ్డ సందీప్, పప్పు శెట్టి సంతోష్,నర్కుటి ఫలపతి రాజ్,ధరావత్ తేజస్, రాజశేఖర్, సందీప్, శ్రీనివాస్, సుధాకర్, శ్రీకాంత్ ,మచ్చ ఉదయ్,కక్కెర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సుష్మా స్వరాజ్ జయంతి వేడుకలు



పాలకుర్తి ఫిబ్రవరి 14:మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ సాధనలో కీలక భూమిక పోషించిన మాజీ కేంద్ర మంత్రి తెలంగాణ చిన్నమ్మ సుష్మా స్వరాజ్ జయంతి వేడుకలను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దాదాపు 1400 మంది ప్రాణ త్యాగము చేసి అమరులైతే వారి కుటుంబాలను చూసి చలించిన అప్పటి కేంద్ర మంత్రివర్యులు సుష్మా స్వరాజ్ గారు పార్లమెంటు సమావేశాలలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒప్పించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించిందని ఈనాటి తెలంగాణ ప్రజల కల నేలవేరించేందుకు వారు పని చేసిన విధానం చాలా గర్వించదగినదని అన్నారు, సుష్మా స్వరాజ్ గారు విదేశాంగ మంత్రిగా పనిచేసినప్పుడు ప్రపంచంలోని అన్ని దేశాలతో భారతదేశానికి ఉన్న మైత్రి గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కదుదుల నిరంజన్ రెడ్డి ,జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు మంచినీళ్ల ఉపేందర్ రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శులు వేల్పుల దేవరాజు ,పెనుగొండ సోమేశ్వర్ ,పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్, మండల ఉపాధ్యక్షులు ఈర్ల రాజు, మండల గిరిజన మోర్చా జిల్లా నాయకులు శంకర్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు బానోత్ రవి, యువ మోర్చా జిల్లా కార్యదర్శి రాణా ప్రతాప్ చారి , పూజారి మహేష్ ,మండల కార్యదర్శి గనగని రాజు ,హరీష్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేయాలి

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు.. ఫిబ్రవరి20న చలో హైదరాబాద్ ను జయప్రదం చేయండి వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ



కేసముద్రం, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈనెల 20న జరిగే చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరించారు.అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్ అధ్యక్షతన జరిగిన సభలో నందగిరి వెంకటేశ్వర్లు, ఏ ఐ కే యం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణలు మాట్లాడుతూ..ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 20న హైదరాబాదులో నిర్వహించే భారీ నిరసన ప్రదర్శన,సభకు ప్రజలు భారీ ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు.ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పేదలందరికీ పక్కా గృహాలు,వ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవ కాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ.ఐ ఎఫ్ టి యు నాయకులు బట్టు నాగేశ్వరరావు,మిట్ట గడుపుల వెంకన్న, కాసు సూరయ్య, శ్రీనివాస్ రెడ్డి, సురేష్, సంజీవ, ఉపేందర్, ఆదినారాయణ, ఊదరి వీరయ్య, నానబాల దూదయ్య, సజ్జనపు సరస్వతి, రుక్మమ్మ, బి. సరిత, రంగమ్మ, ప్రమీల, జయమ్మ, పార్వతి, కవ్వి, రాధిక,లలిత తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణం లో సేవాలాల్ జయంతి వేడుకలు



### సేవాలాల్ జయంతి వేడుకలకు వేలాదిగా తరలిరావాలి

### నేడు పాలకుర్తిలో నియోజకవర్గస్థాయి జయంతి వేడుకలు

### సేవాలాల్ జయంతి ఉత్సవకమిటీ అధ్యక్షులు హమ్యా నాయక్

పాలకుర్తి ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ (సూర్య)గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా పండుగ వాతావరణాన్ని తలపించేలా నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేశామని, జయంతి వేడుకలను విజయవంతం చేసేందుకు గిరిజనులు వేదాదిగా తరలిరావాలని సేవాలాల్ ఉత్సావ కమిటీ అధ్యక్షులు జాటోతు హమ్యా నాయక్ గిరిజనులను కోరారు. శుక్రవారం పాలకుర్తిలో హమ్యా నాయక్ మాట్లాడుతూ పాలకుర్తి లో గల సేవాలాల్ మందిర నిర్మాణం వద్ద సేవాలాల్ 286వ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గస్థాయిలో పాలకుర్తిలో నిర్వహించే జయంతి వేడుకలకు గిరిజన మహిళలు గిరిజన వేషధారణతో వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. సేవాలాల్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. సేవాలాల్ జయంతి సందర్భంగా ఉదయం 9 గంటలకు భోగ్ బండారో కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహించే సేవాలాల్ జయంతి వేడుకలకు గిరిజన నాయకులు, గిరిజన పెద్దలు, స్వచ్ఛంద సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు లావుడియా భాస్కర్ నాయక్, ధరావత్ సురేష్ నాయక్, ధారావత్ రాజేష్ నాయక్, లకావత్ రవి నాయక్, గుగులోతు కిషన్ నాయక్, గుగులోతు యాకు నాయక్, భూక్య శ్రీను నాయక్, బోడ మహేందర్ నాయక్ లతో పాటు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## నిరంతర శ్రమ, సమయపాలన విద్యార్థుల విజయానికి మూలాలు-కజాంపురం దామోదర్




హసన్పర్తి, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ (సూర్య).విద్యార్థుల విజయసాధనకు నిరంతర శ్రమ, సమయపాలన ఎంతగానో తోడ్పడతాయని మోటివేషనల్ స్పీకర్ కజాంపురం దామోదర్ అన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ మహాత్మజ్యోతిరావుపులే బాలికల పాఠశాలలో విద్యార్థినిలకు ఏర్పాటుచేసిన 'సంస్కార వికాస శిక్షణ' కార్యక్రమంలో దామోదర్ ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే విద్యపై ఆసక్తి పెంచుకుంటూ, ప్రణాళికాబద్ధంగా కృషిచేయాలని సూచించారు. చిన్నతనంనుండే కష్టపడే స్వభావం, స్వీయ క్రమశిక్షణ, నీతి, నిజాయితీతో ముందుకెలితే, విద్యార్థులు ఎలాంటి ఉన్నత స్థితికైనా చేరుకోగలరన్నారు. సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్ మాట్లాడుతూ.. మానసిక రుగ్మతలకు దారితీసే, విలువైన సమయాన్ని వృధా చేసే సెల్ఫోన్ వాడకాన్ని తగ్గించుకొని, మన ఇంటిలోని నానమ్మ, తాతయ్యలకు దగ్గరకండని సూచించారు. 'షేర్' సంస్థ సభ్యులు భూక్య జగన్, గాయత్రి, బాల్యవివహాలకు దూరంగా ఉండాలని ఉద్భోధించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ సంస్థ కార్యవర్గసభ్యులు మార్క రవీందర్ గౌడ్, తాడూరి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాందీ భవన్ కుబయలుదేరిన నడికూడ మండల సమన్వయ కమిటీ



నడి కూడ ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్. సూర్య:పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం నడికుడ మండల కాంగ్రెస్ పార్టీ సమన్వ కమిటీ సభ్యులు హైదరాబాద్ గాందీ భవన్ లో కుల గణన మరియు యస్సీ వర్గీకరణ విషయంలో విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొనుటకై బయలుదేరడం జరిగింది. చలో గాంధీభవన్ బయలుదేరిన సమన్వయ కమిటీ సభ్యులు కోడెపాక కర్ణాకర్, పాడి ప్రతాప్ రెడ్డి,పర్నెం మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి మలహాల్ రావు, గోల్కొండ సదానందం,బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, పార్నెం తిరుపతిరెడ్డి, బొల్లె బిక్షపతి, పెద్ద బోయిన రవీందర్ యాదవ్,కోడెపాక ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

### రైస్ మిల్లు పై సివిల్ సప్లై అధికారుల దాడులు

### 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం

### మిల్లు యజమానిపై కేసు నమోదు



కేసముద్రం,ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని మహమూద్ పట్నం లో గల వీరాంజ నేయ బిన్నీ రైస్ మిల్లు పై జిల్లా సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించి 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... మహమ్మద్ పట్నం శివారులోని వీరాంజనేయ బిన్నీ రైస్ మిల్లు లో పిడిఎస్ బియ్యం అక్రమంగా నిల్వచేసి, విక్రయిస్తున్నారని తెలిసిన విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సదరు మిల్లులో అక్రమంగా నిల్వ చేసిన 25 క్వింటాళ్ళ,750 గ్రాముల బియ్యాన్ని స్వాధీనం చేసుకొని, పంచనామా నిర్వహించి, మండల కేంద్రంలోని ఎం ఎల్ ఎస్ పాయింట్ లో భద్రపరిచినట్లు తెలిపారు. పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వచేసిన రైస్ మిల్లు యజమాని ఐలయ్య పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ నిరుపేదలకు అందించే పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా నిలువ చేసిన, విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఏ డీ సీ ఎస్ ఓ రమేష్, కేసముద్రం మండల గిర్దావరి చెరుకు బాబు, డీసీఎస్ఓ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### మెగా పశువైద్య శిబిరం

### మేలుజాతి దూడల ప్రదర్శన



పాలకుర్తి పిబ్రవరి 14 మేజర్ న్యూస్ (సూర్య)నగామ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన మరియు పాల ఉత్పత్తి ఫోటి నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంనకు జనగామ జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ వై.రాధా కిషన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయానికి అనుబంధంగా పాడి పరిశ్రమను పెంపొందించుకోవాలి అని,మేలు జాతి పశు సంతతి ద్వారా అధిక పాల దిగుబడి పొందుతూ ఆర్దికంగా లబ్ధి పొందాలని,గోపాల మిత్రుల సేవలు వినియోగించుకోవాలని రైతులకు తెలిపినారు. ముగ్గురు ఉత్తమ పాడి రైతులకు బహుమతులు ఇవ్వనైనది ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ వీరమనేని.రఘు బాబు గారు మాట్లాడుతూ కేవలం ఆడదు డలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నదని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది ఈ శిబిరంనకు స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ అశోక్ రెడ్డి,పాలకుర్తి,చెన్నూర్ పశువైద్యాదికరి డాక్టర్ రమ్య ,మల్కాపూర్ పశువైద్యదీకరి డాక్టర్ అనేష్ మల్కాపూర్ లు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వనైనది . ఈ శిబిరంలో 66 పశు వులు రాగా 24ఎదుకు రాని 48దూడలకు నట్టల నివారణ మందులు, క్యాల్షియం లవణ మిశ్రమం ఇవ్వడం జరిగింది 8 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు 2 కృత్రిమ గర్భధారణలు చేయడం జరిగింది శిబిరంలో ఏరియా గోపాలమిత్ర సూపర్వైజర్ఎంపటి. రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు. ఏ . వెంకటయ్య,బి .మధుమోహన సమ్మయ్య,ఆర్ .సమ్మయ్య, గోపాల్, సంపత్, రజిత, దివ్య, శివప్రసాద్ మరియు పశుమిత్ర వి .రజిత గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## ఒకేరోజు గుండెపోటుతో ఇద్దరు మృతి



డోర్నకల్ ఫిబ్రవరి14: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ ఉమ్మడి మండలంలో ఒకేరోజు గుండెపోటుతో ఇద్దరు మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లాలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఉమ్మడి డోర్నకల్ మండలం మన్నెగూడెం గ్రామనికి చెందిన యరసంగి.బాబు(68) గుండెపోటుతో మృతి చెందాడు.డోర్నకల్ మండల కేంద్రానికి చెందిన ఎరువ.రాము గుండెపోటుతో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఒకేరోజు ఇరువురు గుండెపోటుతో మరణించడంతో మండలంలో విషాదచాయలు అలుముకున్నాయి

## గూడెం పోసాలు మృతి బిజెపికి తీరని లోటు

### వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పరకాల కంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళి ప్రసాద్ రావు



నడి కూడ ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్. సూర్య: భారతీయ జనతా పార్టీ మాజీ బూత్ అధ్యక్షులు గూడెం పోసాలు మృతి పార్టీకి తీరని లోటు అని బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు అన్నారు. శుక్రవారం నడి కూడ మండలం చౌటుపర్తి గ్రామానికి చెందిన గూడెం పోసాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు మీ కుటుంబానికి భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారి వెంట బిజెపి నాయకులు గోనెల కోటేశ్వర్, సుధీర్, సురేష్, సమ్మయ్య, ఆనంద్, అనిల్ నర్సింగారావు, కుమారస్వామి సంపత్ ,తదితరులు పాల్గొన్నారు

## రైల్వే షెడ్ ప్రాంతంలో ఈగ మల్లేశం జన్మదిన వేడుకలు



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి14 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ రైల్వే షెడ్ ప్రాంతంలో కేంద్ర ఖాది చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.శుక్రవారం వరంగల్ రైల్వే గుడ్ షెడ్ లో గ్రేటర్ వరంగల్ మాజీ డిప్యూటీ మేయర్ కక్కే సారయ్య ఆధ్వర్యంలో ఈగ మల్లేశం జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈగ మల్లేశం అభిమానుల తో కలిసి సారయ్య కేట్ కట్ చేసి,స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అయూబ్ ఖాన్,ఎగ్గడి శివ, హమాలీ యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పి.వి.పి ఆధ్వర్యంలో అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమం

హసన్పర్తి, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ (సూర్య). భారత్ వికాస పరిషత్ ఓరుగల్లు శాఖ(బి.వి.పి) ఆధ్వర్యంలో శుక్రవారం వరంగల్ దేశాయిపేటలోని నాగార్జున ప్రైమ్ స్కూల్ లో అనిమియా ముక్త్ భారత్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బి.వి.పి కార్యదర్శి కె. సత్యనారాయణ మాట్లాడుతూ.. బి.వి.పి నిర్వహించే కార్యక్రమాల్లో అనీమియా కార్యక్రమం ముఖ్యమైనది అన్నారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడం, వారిలో సంస్కారాన్ని నేర్పించడానికి బృందగీతాల పోటీలతో పాటు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రమాద వశాత్తు అంగవైకల్యం పొందిన వారికి తమ సంస్థ నుంచి కృత్రిమ అవయవాలను అందజేస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా పేద రైతులకు ఆసరాగా ఉండేందుకు పవర్ స్ప్రేర్లను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం బి.వి.పి కన్వీనర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం 8,9,10 వ తరగతి విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఐరన్, పోలిక్ యాసిడ్, కాల్షియం,




విటమిన్, మందులు పంపిణీ చేశారు. డాక్టర్ డి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు ఫార్మసీ విద్యార్థులు పి. సోనాలిక, ఆసిఫా, గీత, అఖిల తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులు.. వారు మళ్లీ దరఖాస్తు చేయనక్కర్లేదు..!

### తహసిల్దార్ ఆర్. ప్రవీణ్ కుమార్

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 14(మేజర్ న్యూస్ సూర్య):ప్రజా పాలన, గ్రామ సభ లో కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నవారు 'మీసేవ' పోర్టల్ లో మళ్లీ దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదని భీమదేవరపల్లి తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజల్లో అనేక సందేహాలు ఉన్న నేపథ్యంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. భీమదేవరపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో 2,451, ప్రజాపాలన కార్యక్రమంలో 2,128, మొత్తం 4,579 కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వచ్చాయని వివరాలు వెల్లడించారు. రెండుసార్లు దరఖాస్తు చేసుకున్న 1,284 తీసివేయగా మిగిలిన 3,295 దరఖాస్తుల డాటా ను ఆన్ లైన్ లో నమోదు చేసినట్లు తెలిపారు. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు నమోదుకు మీ సేవలో అవకాశం ఉందని సూచించారు. కొత్త రేషన్ కార్డుల




కోసం ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించబడుతుందని అన్నారు.

## డిజిటల్ పంటల సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలన



ఇనుగుర్తి, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని చిన్న ముప్పారం గ్రామ శివారులో గల పంట పొలాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు నిర్వహిస్తున్న డిజిటల్ పంటల సర్వే కార్యక్రమాన్ని శుక్రవారం మహబూబాబాద్ జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సర్వే ద్వారా చిన్న ముప్పారం గ్రామంలో 2000 ఎకరాలలో గల పంటలను ప్రతి ఒక్క పొలానికి వెళ్లి ఆన్లైన్ లో నమోదు చేయడంతో పాటు పంటల యొక్క ఫోటోలను ఆన్లైన్ లో పొందుపరచడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏవో,ఇనుగుర్తి మండల వ్యవసాయ అధికారి భూక్య మహేందర్,వ్యవసాయ విస్తరణ అధికారి ముజాహిద్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## యూపీఎస్ విధానాన్ని ఐక్యంగా వ్యతిరేకిద్దాం



### -ఎమ్మెల్సీ పోటీ అభ్యర్థి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి

దంతాలపల్లి,ఫిబ్రవరి 14 (సూర్య న్యూస్):కేంద్ర ఆర్థిక శాఖ యూనిఫైడ్ పెన్షన్ విధానం(యూపీఎస్) పై నోటి ఫికేషన్ ను జారీ చేయడాన్ని కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ టీఎస్ సీపీఎస్ ఈయూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు పలు చోట్ల ప్రచారం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పోరాడుతుండగా,ఇప్పుడు కేంద్రం యూపీఎస్ విధానాన్ని తీసుకురావడం గర్హనీయమన్నారు.అటు సీపీఎస్ గాని ఇటు యూపీఎస్ గాని రెండూ కూడా కార్పొరేట్ వ్యవస్థను బ్రతికించడానికే తప్పితే సగటు ఉద్యోగ ఉపాధ్యాయునికి మేలు చేసేవి కావని, 2004 లో సీపీఎస్ వచ్చినప్పుడు మేము లేము కానీ,ఈ రోజు యూపీఎస్ ను అడ్డుకోవడానికి సీపీఎస్ సంఘం వుంది,అంతే కాకుండా చట్టసభల్లో గొంతు వినిపించడానికి ఈ సారి ఎమ్మెల్సీ గా కూడా పోటీ చేస్తున్నామని, తప్పకుండా ఎన్నికల్లో గెలిచి పాత పెన్షన్ సాధిస్తామని తెలిపారు.

## బడుగు రజితకు నివాళులర్పించిన రేణుకుంట్ల సదయ్య.



శాయంపేట, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ సూర్య :శాయంపేట మండలం తహరాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బడుగు రవీందర్,అశోక్ సోదరి బడుగు రజిత ఇటీవల పరమపదించినారు. శుక్రవారం ఆమె దశదినకర్మ కార్యక్రమానికి పరకాల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రేణుకుంట్ల సదయ్య హాజరై మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహరాపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ కుక్కల బిక్షపతి, కొమ్ముల సంతోష్,రేణికుంట్ల కుమారస్వామి, ధారంగుల చంద్రప్రకాష్,వల్లెపు దిలీప్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు కుర్చీల బహుకరణ



ఇనుగుర్తి, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి ప్రభుత్వ పాఠశాలకు బీఆర్ఎస్ మాజీ వార్డు సభ్యులు జల్లె శ్రీను శుక్రవారం కుర్చీలను బహుకరించారు.అదేవిధంగా పాఠశాలలో త్రాగునీటి సదుపాయాన్ని కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయనను ఉపాధ్యాయుల బృందం అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి పిబ్రవరి 14 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలం చీమల బాయి తండా మాజీ సర్పంచ్ మోతిలాల్ సోదరుడి వివాహ వేడుక కు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జెడ్పిటిసి పూస్కూరి శ్రీనివాసరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,విస్నూర్ మాజీ ఎంపీటీసీ మాటూరి యాకయ్య, మహేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి14 మేజర్ న్యూస్ (సూర్య) కులగణనలో ప్రజలందరిని భాగస్వాములను చేసి తాజాగా,శాస్త్రీయంగా రీసర్వే చేపట్టాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇటీవల జరిపించిన సర్వే,నిండు శాసనసభ సాక్షిగా వెల్లడించిన నివేదిక చిత్తు కాగితంతో సమానమన్నారు.హైదరాబాద్ తెలంగాణ భవన్ లో శుక్రవారం మధ్యాహ్నం ఎంపీ రవిచంద్ర విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం తూతూమంత్రంగా సర్వే జరిపించిందని,రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలినాళ్లలోనే (2014 ఆగస్ట్ 17వ తేదీన) కేసీఆర్ చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ను ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.సర్వే లెక్కల ప్రకారం బీసీలు 51%కాగా,10 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే లో 46.25%అని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు.బీసీ జనాభా 21లక్షల 52వేల 677 తగ్గినట్లు చూపడం అసంబద్ధంగా ఉందని ఎంపీ వద్దిరాజు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అణచివేసే,అన్యాయం చేయాలనే దురుద్దేశంతోనే సర్వే అ శాస్త్రీయంగా జరిపించిందని మండిపడ్డారు.సర్వే లెక్కలు సహా బోగస్ అని నిరూపించడంతో, ప్రజల నుంచి తీవ్ర నిరసన వ్యక్తం కావడంతో ప్రభుత్వం దిగొచ్చిందన్నారు.తిరిగి చేపట్టే సర్వే కు ప్రతి ఇంటికి విధిగా వెళ్లి శాస్త్రీయ పద్ధతిలో సర్వే చేపట్టాలని ఎంపీ వద్దిరాజు డిమాండ్ చేశారు.అర్థంపర్థం లేని కాలమ్స్,57 ప్రశ్నలతో ప్రజలను అయోమయానికి గురి చేయకుండా కులం కోసం సర్వేను సమగ్రంగా జరిపించాలని, వివరాలను చిత్తశుద్ధితో వెల్లడించాలని ఆయన కోరారు.అలాగే, కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ఇందుకోసం అఖిల పక్షాన్ని ప్రధాని నరేంద్రమోడీ వద్దకు తీసుకెళ్లాలని, ఓబీసీ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని కోరారు. ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలంటూ ప్రధానిపై మరింత వత్తిడి పెంచుదామన్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతిని సెలవు జాబితాలో చేర్చడంలో విఫలం

### - గిరిజన,ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు ప్రగల్బాలు పలికారు

### -బి ఎస్ పి డోర్నకల్ ఇంచార్జ్ పార్వతి రమేష్ నాయక్



దంతాలపల్లి ఫిబ్రవరి14(సూర్య న్యూస్)ప్రపంచ గోర్ బంజారాల అయిదవ గురువు సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవుల జాబితాలో చేర్పిస్తానని ప్రగల్భాలు పలికిన గిరిజన నాయకులు,ఎమ్మెల్యేలు విఫలం అయ్యారని మిగతా ఆదివాసి గిరిజన లంబాడీ ప్రజా ప్రతినిధులు ఎక్కడ ఉన్నారనిసెలవుల జాబితా లో చేర్పించకపోగా కనీసం గత ప్రభుత్వం లాగా ఆప్షనల్ హాలిడే కూడా ఇప్పించలేక పోయిన ఆదివాసి గిరిజన లంబాడీల ప్రజా ప్రతినిధులుపైధ్వజం ఎత్తిన డోర్నకల్ నియోజక వర్గ బహుజన్ సమాజ్ పార్టీ ఇన్చార్జి పార్వతి రమేష్ నాయక్తెలంగాణలో లంబాడీల ఓట్లతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ లంబాడీ గిరిజనులను విస్మరించడం మనము గమనించవచ్చు ఎన్నో హామీలు ఇచ్చిన విధముగా సద్గురువు సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని నగరం నడిబొడ్డున పెడతాను అన్న రేవంత్ రెడ్డి దాని ఊసే లేక సెలవుల జాబితా లో ఆదివాసి గిరిజన లంబాడీల పండగలకు స్థానం కల్పిస్త అని ప్రగల్భాలు పలకడం ఇది వరకే మనం విని ఉన్నాము.కానీ ఆచరణలో ఈ హామీలు శూన్యం అని తెలిపోయాయి

దీనికి ఒక్క అడుగు ముందు వేసి డోర్నకల్ నియోజక ఎమ్మెల్యే రామ చంద్రు నాయక్ ఖచ్చితముగా సద్గురువు సేవాలాల్ మహారాజ్ జయంతి ని సెలవుల జాబితాలో చేర్పిస్తాను గత సంవత్సరం పలు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల వేదికల మీద ప్రగల్భాలు పలికిన విషయం మన అందరికి తెలిసిందే, పైగా సెలవుల జాబితాలో చేర్పించక పోగా గత ప్రభుత్వాల లాగ కనీసం ఆప్షనల్ హాలిడే కూడా ఇప్పించలేక పోయారు అని ఎద్దేవ చేశారు.

కాంగ్రెస్ పార్టీ యొక్క మాటలు జూటా మాటలు అని వారి ఆరు గ్యారంటీ లో అల్లావుద్దీన్ అద్భుత దీపంలాంటి మాటలు అని వీరు అంత మాటల గారడి తో మన పేదలను మోసం చేసారు అని ఈ సందర్భముగా తెలియ చేసారు

# సైబర్ నేరాలపై కళాశాల విద్యార్థులకు అవగాహన



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 14(మేజర్ న్యూస్ సూర్య):వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పోలీస్ జాగృతి కళా బృందం ఆధ్వర్యంలో మండలంలోని పలు కళాశాలల్లో విద్యార్థులకు సైబర్ నేరాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని మోడల్ స్కూల్, ఏకెవిఆర్ జూనియర్, డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు పాల్గొని, సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలను విద్యార్థినులకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాయిబాబు మాట్లాడుతూ యువత డ్రగ్స్, గుట్కా తదితర మత్తు పదార్థాల బారిన పడవద్దని సూచించారు. గంజాయి అమ్మినా, సేవించినా 8712584473 నంబర్ కు సమాచారం అందించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు, డయల్ 100, షీ టీమ్స్, సైబర్ క్రైమ్స్ తదితర అంశాల గూర్చి క్షుణ్ణంగా వివరించారు. సైబర్ నేరం బారిన పడితే 1930 కి ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏ కెవిఆర్ ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రెహమాన్, ఏఎస్ఐ సంపత్, అధ్యాపక బృందం, పోలీస్ కళాబృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మహిళా జడ్జిపై దాడి చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి అడ్వకేట్ తాళ్లపల్లి మధుకర్



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 14(మేజర్ న్యూస్ సూర్య):రంగారెడ్డి జిల్లా కోర్టులో బుధవారం ఒక మహిళా జడ్జి పైకి నిందితుడు చెప్పు విసిరిన ఘటనను భీమదేవరపల్లి మండలానికి చెందిన అడ్వకేట్ తాళ్లపల్లి మధుకర్ తీవ్రంగా ఖండించారు. ఘటనకు సంబంధించి శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళా జడ్జిపై ఖైదీ దాడిని న్యాయవ్యవస్థపై జరిగిన దాడిగా అభిప్రాయపడ్డారు. నేరం రుజువు కావడంతో శిక్ష విధించిన జడ్జిపై చెప్పుతో దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. దాడి చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. న్యాయస్థానాలకు పూర్తి రక్షణ కల్పించాలని, ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యే నాగరాజును కలిసిన మహేష్



వరంగల్ టౌన్, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ సూర్య, నగరంలోని 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ జన్మదినం సందర్భంగా వర్ధన్నపేట శాసనసభ్యులు హనుమకొండ క్యాంప్ ఆఫీస్ లో కేఆర్ నాగరాజు ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువతో మహేష్ ను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనాధ పిల్లలకు వృద్ధులకు సేవ కార్యక్రమాలు చేయాలని అన్నారు అనంతరం అడుప మహేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాలనుసారంగా పండ్ల పంపిణీ కార్యక్రమం సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు. లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ గౌడ్ మాట్లాడుతూ బర్త్డే కేకులు కటింగ్ కాకుండా రక్తదాన శిబిరాలు సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్. ఎస్సీ సెల్ అధ్యక్షుడు పస్తం శంకర్. ఎస్సార్ నగర్ గ్రామ అధ్యక్షుడు మచ్చర్ల స్టాలిన్. ఎన్టీఆర్ నగర్ గ్రామ అధ్యక్షుడు. ఈర్ల రాజేందర్. ఏకామ్రాచారి. కమలాకర్ తదితరులు పాల్గొన్నారు

## పాలకుర్తి మండల కేంద్రంలో గంజాయిని పట్టుకున్న పోలీసులు




పాలకుర్తి పిబ్రవరి 14 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రంలోని జనగామ రోడ్డులో బస్టాండ్ సెంటర్లో మూడు బ్యాగులతో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను పాలకుర్తి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూమహారాష్ట్ర కు చెందిన ఇద్దరు వ్యక్తులు ఒరిస్సా నుండి గంజాయి కొనుగోలు చేసి మహారాష్ట్ర కు తరలిస్తుండగా పట్టుకున్నామని వారు తెలియజేశారు.వారి వద్ద నుండి 32 కేజీల గంజాయి,రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్, మరియు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ కు హాజరైన ఎంసిఆర్బి అధ్యక్షులు




భీమదేవరపల్లి, ఫిబ్రవరి 14(మేజర్ న్యూస్ సూర్య):సెంటర్ ఆఫ్ ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్, ట్రైనింగ్ ఇన్ అగ్రికల్చర్ బ్యాంకింగ్ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి 15 వరకు పూణేలో జరుగుతున్న వైకుంత్ మెహతా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్మెంట్ కార్యక్రమంలో ములుకనూరు గ్రామీణ, సహకార పరపతి సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ములుకనూరు సొసైటీ సక్సెస్ స్టోరీ ని ఈ కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శుక్రవారం ఆవిష్కరించి, సంఘం కార్యకలాపాల గూర్చి ప్రసంగించారు. అనంతరం సంఘ ప్రగతిని పలువురు ప్రతినిధులు ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి జాతీయ, అంతర్జాతీయ సహకార సంఘం ప్రతినిధులు హాజరయ్యారు.

## రైతు భరోసా పై మాట్లాడే హక్కు బి.ఆర్.ఎస్ నాయకులకు లేదు కాంగ్రెస్ జిల్లా నాయకులు పచ్చునూరి కరుణాకర్

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 14(మేజర్ న్యూస్ సూర్య):బి ఆర్ ఎస్ నాయకులకు రైతు భరోసా పై మాట్లాడే హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పచ్చునూరి కరుణాకర్ మండిపడ్డారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష రూపాయల రుణమాఫీని ఐదు సంవత్సరాల పాటు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరంలోనే రెండు లక్షల రుణమాఫీ చేసిందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు, సన్నవడ్లకు 500 బోనస్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు రుణమాఫీ వంటి తదితర పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో ప్రజలను మోసం చేసిందని, ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్లతో సొంతింటి



కల నెరవేరబోతుందన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు.

# పేదల ఉచితాలపై న్యాయమూర్తుల వ్యాఖ్యలు బాధాకరం

**బి కే యం యు జాతీయ కార్యవర్గ సభ్యుడు**

**తాటిపాముల వెంకట్రాములు**

**ఉపాధి కల్పించరు,ఉచిత పథకాలు వద్దంటారు**

**బడా బాబులకు ఓ న్యాయం,పేదలకు ఓ న్యాయం**



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి14 మేజర్ న్యూస్ (సూర్య)రైతు కూలీలకు అసంఘటిత రంగ కార్మికులకు చేతివృత్తుల వారికి పేదలకు ప్రభుత్వాలు ఇస్తున్న ఉచిత పథకాలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు వ్యాఖ్యానించడం అత్యంత బాధాకరమని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. పేదలకుఉపాధికల్పించలేక ,కల్పించిన కష్టానికి తగిన కూలి లభించక ,మరోవైపు పాలకుల విధానాలతో నిత్యవసర వస్తువుల ధరలు,విద్యా వైద్యం ఖర్చులు అంతులేకుండా పెరిగి పేదలు దుర్భర జీవితాలు గడుపుతుంటే వారికి ఎంతో కొంత ఉపశమనం కలిగించే విధంగా పాలకులు కొన్ని ఉచిత పథకాలు ప్రవేశపెడితే దానికి వ్యతిరేకంగా న్యాయమూర్తులు చేసిన వ్యాఖ్యలు సామాజిక న్యాయానికి విరుద్ధంగా ఉన్నాయన్నారు.ఉచిత పథకాల వలన పేదలు సోమరిపోతులుగా తయారవుతున్నారని, వ్యవసాయ పనులకు వారు రావడం లేదని చెప్పడం ఏ మాత్రం సరైనది కాదన్నారు. కష్టపడి దేశ సంపదను ఉత్పత్తి చేసిన శ్రమజీవులకు ఆ సంపదలో న్యాయమైన వాటా లభించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి సూచనలు చేయని వీరు పేదలకు ఉచిత పథకాలపై వ్యతిరేకంగా మాట్లాడడం సమాజ శ్రేయస్సుకు మంచిది కాదన్నారు.బడా పారిశ్రామికవేత్తలకు వేలాది కోట్ల రూపాయల రాయితీలను పాలకులు అందజేస్తుంటే వాటిపై స్పందించని న్యాయమూర్తులు అర్హత కలిగిన పేదలకు ఇస్తున్న ఉచిత పథకాలపై మాట్లాడడం దుర్మార్గమన్నారు. ఉచిత పథకాలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న వారు ఎవరైనా తమ వైఖరిని మార్చుకోవాలని, పెరుగుతున్న ఆర్థిక అంతరాలను తగ్గించేందుకు,సామాన్య ప్రజలకు సామాజిక న్యాయం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు .

# సుర్జిత్ నగర్ కాలనీ వాసులకు పట్టాలివ్వాలి

**రోడ్లు డ్రైనేజీ వేసి కాలనీ అభివృద్ధి చేయాలి**

**సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం. చుక్కయ్య**

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి14 మేజర్ న్యూస్ (సూర్య)న్యూ శాయంపేట సూర్జిత్ నగర్ కాలనీ వాసులకు పట్టాలిచ్చి,పక్క గృహాలు, రోడ్డు డ్రైనేజీ ఏర్పాటు చేసి కాలనీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎం చుక్కయ్య డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సుర్జిత్ నగర్ లో కారు ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం చుక్కయ్య మాట్లాడుతూ సుర్జిత్ నగర్ అభివృద్ధికి నోచుకోవడం లేదని,అధికారుల చుట్టు తిరిగిన ఫలితం లేకుండా పోయిందని అన్నారు.గత 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసుకున్న సూర్జిత్ నగర్ ను అభివృద్ధి చేయడంలో పాలకవర్గాలు విఫలం అయ్యారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయకపోవడం దురదృష్టకరమని,ఆర్టీసీ బస్సులు తప్ప ఏ ఒక్కటి అమలు చేయకుండా ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని పేర్కొన్నారు. పేదలకు పట్టాలు ఇచ్చి పక్క గృహాలు నిర్మిస్తామని అమలు చేయకపోవడం దుర్భష్టకరమని ఆయన అన్నారు.రాబోయే కాలంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాట ఉద్యమాలు నిర్మిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ



కార్యక్రమంలో వంగ సదానందం,ధర్నా ప్రభాకర్, గజవెల్లి మొగిలి,పెండ్యాల లక్ష్మణ్,కావటి కేతమ్మ,కోర్ర కృష్ణ,ఇనుముల వనమాల, కే రజిత సమ్మయ్య, రవీందర్,అంకయ్య,శ్రీను పాల్గొన్నారు.

## న్యాయవాది చింతం సదానందం

## తల్లికి వివిధ పార్టీల నాయకుల నివాళి



వరంగల్ లీగల్: ఫిబ్రవరి 14 :మేజర్ న్యూస్ (సూర్య) జిల్లాకు చెందిన న్యాయవాది, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం తల్లి వెంకటలక్ష్మి ఇటీవల మృతి చెందగా దశదిన కర్మ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు శుక్రవారం సదానందం ను పరామర్శించి, వెంకటలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ గండ్ర వెంకట రమణ రేడ్డి, వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్య నన్నపునేని నరేందర్, టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల రమేష్, తెరాస లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు గుర్రాల వినోద్ కుమార్, జువైనల్ జస్టిస్ బోర్డ్ సభ్యులు మేరుగు సుభాష్, న్యాయవాదులు గంగిడి శ్రీధరరెడ్డి, మోలుగురి రంజిత్, కలకోట మహేందర్, ములుగు జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులు గోలుకొండ బుచ్చన్న ,బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.

## శంకర్ నాయక్ కబ్జా చేస్తున్న భూమి స్వాధీనం చేసుకుంటాం-ఎమ్మెల్యే మురళి నాయక్



మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ కీలక వాక్యాలు చేశారు. శుక్రవారం మల్యాల లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ 34 ఎకరాల భూమిని కబ్జా చేశారని ఆరోపించారు. కబ్జా చేసిన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అభివృద్ధికి ఉపయోగిస్తుందని చెప్పారు శంకర్ నాయక్ ఆయన బిడ్డ కొడుకు బినామీ పేరుతో రిజిస్ట్రేషన్ చేసి ప్రభుత్వ భూమిని కబ్జా చేశారు అని అన్నారు..